VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 204 | విజయవాడ 30—11—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్ల ద్వారా	పోస్టు ద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

1898 నుండి ప్రసిద్ధి గాంచినది పండిత్. డి.గోపాలాచార్యులవారి జీవామృతం అరుగుదలకు - బలమునకు ఆయుర్వేదాశ్రమం (స్ర) ఎమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17



ఉప్పెనలో తీవ్ర నష్టానికి గురైన హంసలదీవి గ్రామం [విమానం నుండి తీసిన ఫొటో]

తుపాన్‌వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీరనిముప్పు

పత్రికా గోష్ఠిలో శ్రీ చంద్ర రాజేశ్వరరావు, శ్రీ తమ్మారెడ్డిల వివరణ

యుద్ధ ప్రాతిపదికపై సహాయ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 29

కనీవినీ ఎరుగని రీతిలో యిటీవల సంభవించిన పెనుతుపాను వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు తీరనిముప్పు ఏర్పడిందని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

దాదాపు 1000 కోట్ల రూపాయల విలువైన ఆస్తి నష్టం జరిగిందని 20 వేలమంది మృతి చెందారని వెల్లడించారు. తుపాను బాధితులకు తక్షణమే పునరావాస సౌకర్యం కల్గించాలని డిమాండు చేస్తూ, రాష్ట్ర వనరులు పరిమితి మయినందున ప్రధానంగా కేంద్రం యీ బాధ్యతను స్వీకరించాలని కోరారు.

పత్రికా విలేకర్ల గోష్ఠిలో వారు ఒక సంయుక్త ప్రకటనను విడుదలచేశారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు కూడా ఈ పత్రికా గోష్ఠికి హాజరయ్యారు.

ఇటీవల సంభవించిన తుపాను సారవంతమయిన ఐదు కోస్తా జిల్లాలలో తీవ్ర ప్రాణ నష్టాన్ని, పశువుల నష్టాన్ని, పంటల నష్టాన్ని కల్గించింది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో వచ్చిన వరదలు ఆ ప్రాంతాన్ని కూడా దెబ్బతీశాయి.

తుపాను, వరదలవల్ల [illegible] రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీరనిముప్పు ఏర్పడింది.

దాదాపు కోటిమంది ప్రజలు యీ తుపాను బీభత్సానికి గురయ్యారు. మొత్తం 20 వేలమంది మరణించారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే 15 వేలమంది ప్రాణాలుకోల్పోయారు. రెండు లక్షలు పశువులు మరణించాయి. దివిసీమలో 70 వేల మంది ఉప్పెన నష్టానికి గురయ్యారన్నారు.

20 లక్షల పూరిళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయి. వేలాదిపశ్చాభవనాలు, గోదాములు, ఫ్యాక్టరీలు దెబ్బతిన్నాయి.

30 లక్షల ఎకరాలలో వరి, చెరకు, అరటి, పళ్ళ తోటలు, ప్రత్తి, పొగాకు, తమలపాకు తోటలు, ఎండుమిరపలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాస్త్ర పంటలను తిరిగి పండించటానికి చాలా కాలం పడుతుంది.

ఇదే అదాయంగల వ్యవసాయ రాష్ట్రానికి తీవ్రనష్టం కలిగించింది. దీనిపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు, యితర పేదలు పనులులేక అరటికో అలమటిస్తున్నారు.

ఇంటర్ ఉత్పత్తి విలువను అంచనావేస్తే కనీసం రు. 500 కోట్లు నష్టం వాటిల్లిందని పూరిళ్ళు, భవనాలు, ఫ్యాక్టరీల వల్ల నష్టం రు. 500 కోట్లు పుంతగిలదని అంచనా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కాలంలో జరిగిన నష్టం గాక యిది అదనపు నష్టమని పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక, పునరావాస కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికపై చేపట్టాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వనరులు పరిమిత మయినందున ప్రధాన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని కోరారు. ఈ క్రింది సహాయక చర్యలను సూచించారు.

సహాయక చర్యలు

ఉప్పెనవల్ల కొట్టుకుపోయిన గ్రామాలకు చెందిన ప్రజలకు ఉదారంగా సహాయం చేయాలి. ఈ గ్రామాలను పునర్నిర్మించాలి అలాంటి ఎవర్యుద పరిస్థితిలో రక్షించుకొనేందుకు ప్రతి గ్రామంలోనూ ఒక కమ్యూనిటీ హాలు నిర్మించాలి.

చూళ్ళవారికి యిస్తున్న సహాయం తక్కువగా వున్నది. ఇది బాధా అందరకూ అభివృద్ధిచేయాలి. కనీస పక్షం 300 చ. పెంచాలని డిమాండ్ చేశారు. అవినీతిని, అలసత్వాన్ని తొలగించేందుకు ఆ కర్మడి కక్కడే అందజేస్తున్నదన్నారు.

తుపాను, వరదలకు గురయిన అన్ని ప్రాంతాలలో రైతులకు పన్నుల రెమిషన్ యివ్వాలని కోరారు. పేదరైతులకు యిచ్చిన రుణాలను రద్దు చేయాలని, యితర రైతులకు యిచ్చిన రుణాల వసూలును వాయిదా వేయాలని వారు కోరారు. వ్యవసాయం తిరిగి ప్రారంభించేందుకు కొత్తగా రుణాలయివ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు, యితర గ్రామీణపేదలకుయిచ్చిన అన్ని రుణాలను రద్దు చేయాలని కోరారు.

(మిగతా 3వ పేజీలో)

సహాయ కార్యక్రమాలకు విద్యార్థి, యువజన సమాఖ్యల కార్యకర్తలు

విజయవాడ, నవంబర్ 29

తుపాను బాధితుల సహాయ కార్యక్రమంలో పాల్గొనేందుకు 60 మంది యువజన సమాఖ్య విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు నేడిక్కడ నుండి దివి తాలూకా బయలుదేరి వెళ్ళారు.

దివి తాలూకాలో తుపానుకు గురైన ప్రాంతాలలో యింకా అలానే వున్న మృతదేహాలు, పశువుల కళేబరాలను తొలగించే కార్యక్రమంలో కార్యకర్తల బృందం పాల్గొంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సమాఖ్యల కార్యకర్తలు సేకరించిన నిధులు, వస్త్రాలు వగైరాలను తుపాను బాధితులకు పంపిణీ చేస్తారు.

ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. పుల్లారెడ్డి నాయకత్వంగల ఈ బృందంలో ఏలూరు పి. ఆర్. రెడ్డి కళాశాల చెందిన ఎం. బి. ఎస్. పి. విద్యార్థులు, విజయవాడ నుండి విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల కార్యకర్తలు, మరో ఆరుగురు యువ మహిళలు వున్నారు.

ఈ బృందం తర్వాత నాలుగు దళాలుగా విడిపడి శ్రీయులు ఏ. కిశోర్ [illegible] తీర్థయాత్రలను కొనసాగిస్తుంది. తుపాను బాధితులకు ధైర్య సౌకర్యాలు కల్పించేందుకు ఈ బృందం చెంద విజయవాడ జనతా హాస్పటల్ డాక్టరు బి. వి. ఎస్. రాజు, డాక్టర్ సజ్జాద్ (లుమంబా యూనివర్శిటీ) కూడా వెళ్ళారు. ఈ బృందం నేడు విద్యార్థి, యువజన కార్యకర్తలు సేకరించిన 15 బస్తాల దుస్తులు, వస్త్రాలు పంపిణీ చేసేందుకు తీసుకువెళ్ళారు. యితర ప్రాంతాలకు చెందిన కార్యకర్తలంతో నేడు, రేపు మరికొన్ని బృందాలు తుపానుకు గురయిన ప్రాంతాలకు బయలుదేరి వెళ్తాయి.

ఈ బృంద సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ తుపాను బాధితుల సహాయం చేసేందుకు ముందుకొచ్చిన విద్యార్థి, యువజన సమాఖ్య కార్యకర్తలను, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావులు అభినందించారు.

హైదరాబాద్ నుండి మరో దళం

"దివి తాలూకాలో శవాల తొలగింపు ఇతర సహాయ సేవా కార్యక్రమాలలో పాల్గొనేందుకు, హైదరాబాద్ నగర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్, శ్రీ వి. ప్రభాకర్ల నాయకత్వాన ఒకదళం నేటి మధ్యాహ్నంబయలుదేరి వెళ్ళింది.

తుపాను బాధితులకు సినీ కళాకారులచే నిధి సేకరణ

జంట నగరాలలో

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 29

తెలుగు చలనచిత్ర కళాకారులు కొందరు నేడు జంట నగరాలలో తుపాను బాధితులకు సహాయ నిధిసేకరణను ప్రారంభించారు.

తెలుగు ఫిలిం ఆర్టిస్ట్సు అసోసియేషన్ హైదరాబాదు, సినీ గోయర్స్ అసోసియేషన్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర సమాచార శాఖ సంయుక్త నిర్వహణలో సినీ కళాకారులు నిధి సేకరణ యాత్ర నేటి మధ్యాహ్నం 11.30గంటలకు బారిత్రాత్యాక చార్మినార్‌నుండి ప్రారంభించారు.

[illegible] పత్రికల ద్వారా తెలుసుకొన్న వరుసగా అభిమానులు గంటల కొద్దీ అయా మార్గాలలో వేచియున్నారు.

ప్రదర్శన చార్మినార్ నుండి అప్జల్ గంజ్ చేరుకునేందుకు గంటన్నరకు పైగా పట్టింది.

ఎనిమిది లారీలను, కొన్నిజీపులను నిర్వాహకులు వినియోగించారు.

ఈ నిధిసేకరణ కార్యక్రమంలో శ్రీ జగ్గయ్య, శ్రీ చలం, హాస్యనటులు శ్రీ రాజబాబు, పద్మనాభం, శ్రీ కె. వి. చలం, శ్రీ కోతపాబాబు పాల్గొన్నారు.

సినీ అభిమానులు ఈ యాత్రాబృందం ప్రయాణంచేసే మార్గంలో గుంపులు గుంపులుగా వారిని అనుసరించి తుపానుకు గురైన ప్రదేశాలలో ఎలా వుందో, ఏలమో విరాళంగా అందించి సహకరించాల్సి.

పెక్కుచోట్ల "అభిమానం"ను పట్టి మార్గం సుగమం చేయడానికి పోలీసులకు కష్టం అయింది.

కొన్ని ముఖ్య వ్యాపార కేంద్రాలలో కళాకారులు షాపుల వద్దకు నిధి సేకరించడానికి వెళ్ళగా అభిమానుల రోపిడికి గురవడం, నిర్వాహకులు పోలీసులు అదుపు రోపడము కూడా జరిగింది.

ప్రదర్శన చార్మినార్‌నుండి కోఠి, అబిడ్స్, మీదుగా పోలీసు కంట్రోల్‌రూమ్ చేరుకున్నది.

సికింద్రాబాద్ స్టేషన్‌దగ్గర చేరుకున్నారు. అక్కడినుండి, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్, ముషీరాబాదు, చిక్కడపల్లి మీదుగా నారాయణ గూడ, వై. ఎం. సి. ఎ. చరకు నిధిసేకరణ కార్యక్రమం కొనసాగించారు.

మార్గమధ్యంలో మేడంపైనుండి బట్టలు, డబ్బులు అక్కడక్కడా మంచులు విరాళంగా అందించారు.

మొజంజాహి మార్కెట్‌లో కొందరు బత్తాయిలు, సపోటా పండ్లు అందించారు.

గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రతిపంటకు రు.60 కోట్లనష్టం

విజయవాడ, నవంబరు 29

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఇటీవల సంభవించిన తుపానువల్ల సు. 60 కోట్ల విలువ గల ప్రతిపంటకు నష్టం సంభవించిందని ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషను గౌరవ కార్యదర్శి శ్రీ వి. వాదరి తెలియచేశారు.

ఇదివరకు ఉండగా ప్రత్తి ఉత్పత్తిదారులకు సహాయం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషను తుపాను బాధిత ప్రత్తి ఉత్పత్తి దారుల సహాయనిధిని ఏర్పరచింది.

ఉత్పత్తి దార్లకు 50 శాతం సబ్సిడీతో క్రిమి సంహారక మందులను, ఎరువులను సరఫరాచేసి, విమానం ద్వారా కనీసం 3 సార్లయినా ప్రత్తి చేలపై మందు చల్లే ఏర్పాట్లను గావించవలసిందిగా ప్రభుత్వానికి కాటన్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

ఎరువుల, క్రిమిసంహారక మందులను లక్షణమే చల్లి ఎంత రక్షణచర్యలు తక్షణమే చేపట్టకపోతే ప్రత్తిరోటలు దాదాపుపూర్తిగా ధ్వంసమైపోతాయని వ్యవసాయ శాఖ నిపుణులు తెలిపారు.

ఇదివరకు ఉండగా ప్రత్తి ఉత్పత్తిదారులకు సహాయం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషను తుపాను బాధిత ప్రత్తి ఉత్పత్తి దారుల సహాయనిధిని ఏర్పరచింది.

ఉత్పత్తి దార్లకు 50 శాతం సబ్సిడీతో క్రిమి సంహారక మందులను, ఎరువులను సరఫరాచేసి, విమానం ద్వారా కనీసం 3 సార్లయినా ప్రత్తి చేలపై మందు చల్లే ఏర్పాట్లను గావించవలసిందిగా ప్రభుత్వానికి కాటన్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

గత సంవత్సరంకూడా తుపానువల్ల దెబ్బతిన్న కోస్తాఆంధ్రప్రాంతంలోని రైతులకు సరిగా 19 వ తేదీ వచ్చిన తుపాను కలిగించిన నష్టంతో పోలికి పోయారు. ఈ సంవత్సరం పంటబాగా వుందనుకొన్నారు. సంతోషిస్తున్న సమయంలో హఠాత్తుగా తుపాను వచ్చి చేసిందని ఆయన తెలిపారు.

లక్ష ఎకరాలలో చెఱుకుతోటలు, 3 లక్షల ఎకరాలలో పొగాకు, ఒకటిన్నర లక్షల ఎకరాలలో మిరపతోటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాలలో తేలిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

14 లక్షల ఎకరాలలో పత్తి పంట దెబ్బతిన్నది. దెబ్బ ఎకరాలలో అంటిపోటలు, 5 వేల ఎకరాలలో మామిడి తోటలు దెబ్బతిన్నాయని వారు తెలిపారు.

ప్రత్తి జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలు, ప్రత్తి గింజలనుండి నూనె, పిట్టలనే ఫ్యాక్టరీలు, ఫ్యాక్టరీ భవనాలు యంత్రాలు దాదాపు ఎక్కడ పోయినట్టు నష్టం సంభవించింది.

తుపాను బాధితుల సహాయక కమిటీ:కమ్యూనిస్టుపార్టీచేఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 29

భారత కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రతిపక్ష సంస్థలు తుపాను బాధితులకు సహాయక, పునరావాస కార్యక్రమాలను నిర్వహించటానికి, సమన్వయం చేయటానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం "తుపాను సహాయక కమిటీని" ఏర్పాటు చేసింది.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో యీ విషయాన్ని ప్రకటించారు.

సహాయక కమిటీ సభ్యులు జానికాసు అయ్యన విడుదల చేశారు. శ్రీయులు తమ్మారెడ్డి సత్యనారాయణ, యన్. గిరిప్రసాద్, దాసరి నాగభూషణరావు, వి. శ్రీకృష్ణ, వై. వి. కృష్ణారావు, పంగా సత్యనారాయణ, యం. వి. యస్. కవర్తి, కోండ్రు సుబ్బారావు, టి. వెంకటేశ్వరరావు, ఉ. సరళాదేవి, ఎ. పుల్లారెడ్డి, శ్రీనివాసులు నాయుడు, కె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి, జి. గంగాధరరావు, బి. సుబ్బరాజు, పి. శ్రీరాములు. కమిటీ సభ్యులు పుంజాల శ్రీ దాసరి నాగభూషణరావు కమిటీ కన్వీనరుగా వ్యవహరిస్తారు.

గవర్నరుచే అఖిలపక్ష కమిటీ ఏర్పాటు!

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 29

రాష్ట్రస్థాయిలోతుపాను బాధితులసహాయక కార్యక్రమం పర్యవేక్షణకు అఖిలపక్ష కమిటిని గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ ఏర్పాటు చేయనున్నారని, సంప్రదింపుల అనంతరం ఒకటి, రెండు రోజులలో కమిటీ సభ్యుల పేర్లు ప్రకటించబడతాయని ముఖ్యమంత్రి వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, హర్కిస్టుపార్టీ నాయకులు శ్రీ పి. సుందరయ్య, ఇంకా అనేక మంది కోరారని, ఈరోజే అటువంటికమిటీని ఏర్పాటు చేయాలని భావించానని చెప్పారు. అయితే ఈరోజు, అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలని తాను భావిస్తున్నానని గవర్నర్ తెలిపారని, తాను ఆ సూచనను అంగీకరించానని ముఖ్యమంత్రి చెప్పారు.

సరకుల ఉచిత రవాణా

ఆర్. టి. సి. నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 29

కోస్తా జిల్లాలలోని తుపాను బాధితులు వస్త్రాలు, అన్నాలు, దాతలు ఇవ్వ తంచెస్తే వస్త్రాలను ఉచితంగా రవాణా చేయడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్ణయించింది.

అన్ని జిల్లాలలోని డిపో మేనేజర్లకు, ఆర్. టి. సి. ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జీలకు తగు ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

తుపాను బాధితులకు పంపిణీ నిమిత్తం పార్సిల్సును కృష్ణాజిల్లా కలెక్టరుకు అందజేస్తారు. ఉచిత సర్వీసు పార్సిల్సు ఉచితంగా విజయవాడ చేర్చబడతాయని కార్పొరేషన్ సౌకర్య ప్రకటనలో తెలిపింది.

ఘట్టో అరెస్టు సవాల్

హ్యూరిల్లీ, నవంబరు 29

పాకిస్తాన్ మాజీ ప్రధాని భుట్టోను, పీపుల్సు పార్టీకి చెందిన మరో నలుగురు నాయకులను సైనిక ప్రభుత్వం డిటెన్లో పుంచడాన్ని సవాలు చేస్తూ భుట్టో దాఖలు చేసిన పిటిషన్‌ను లాహోర్ హైకోర్టు విస్తృత స్వీకరించింది.

తుపాను బాధితుల సహాయక నిధి

విశాలాంధ్ర పత్రికలో వచ్చిన వివరాలు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, హైద్రాబాద్	1000-00
విశాలాంధ్ర విజ్ఞాన సమితి, విజయవాడ	1000-00
విశాలాంధ్ర ఉద్యోగులు, కార్మికులు	1331-55
స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ ఉద్యోగులు, కార్మికులు	482-85
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, పురియబుక్‌హౌస్ ఉద్యోగులు	582-00
వి. కె. నరశింహన్, మద్రాసు	200-00
ఒక పాత్రికేయుడు (హైదరాబాదు)	100-00
శ్రీ కేసూరి భద్రిరాజు, అధ్యక్షుడు, కోఆపరేటివ్ సొసైటీ, పెండ్యాల, పశ్చిమగోదావరి జిల్లా	100-00
25, 26, 27 తేదీలలో విద్యార్థి, యువజన మహిళా యువజన సంఘాలద్వారా విజయవాడ చిల్లర వసూళ్ళు	534-45
శ్రీ కాడ సత్యనారాయణగారి ద్వారా తాపేశ్వరం నుంచి	
శ్రీ బోడా సత్యం అండ్ సన్స్, తాపేశ్వరం	50-00
వెంకటేశ్వర మెడికల్ స్టోర్సు "	12-00
శ్రీ కాడ సత్యనారాయణ "	5-00
శ్రీ కోరా వీర్రాజు "	5-00
శ్రీ కోరా సూర్యప్రకాశరావు "	5-00
శ్రీ గుణ్ణం పుల్లారావు "	5-00
శ్రీ పల్లూరి పుల్లాజి చౌదరి "	5-00
శ్రీ వేగుల్ల రామ్మూర్తి, మండపేట	5-00
యితర చిల్లరవసూలు "	10-00
	5432.80

హైద్రాబాద్, విజయవాడల్లో యువజన విద్యార్థి, యువమహిళా సంఘాల కార్మికులు 6000 కాపీల బట్టలు, 1800 కిలోల బియ్యం సేకరించి, యిక్కడకు చేర్చబడినవి.

విరాళాలు దిగువ అడ్రసుకు పంపగోరుచున్నాం.

కన్వీనరు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి

తుపాను బాధితుల సహాయనిధి

C/o విశాలాంధ్ర, విజయవాడ-4.

తుపాను బాధిత ప్రాంతాల పర్యటనకైమొరార్జీరాకనేడే

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 29

ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బాధితులయిన ప్రాంతాలను రేపు విమానంలో సందర్శిస్తారు.

హైదరాబాదు 11 గంటలకు చేరుకుని అక్కడనుండి గన్నవరం 12.20 గంటలకు చేరుకుని వెంటనే ఆర్మీ విమానంలో బయలుదేరి దివిసీమ లో యిని ప్రాంతాలను సందర్శిస్తారు. తిరిగి 1.30 గంటలకు గన్నవరం చేరుకుంటారు. అనంతరం గన్నవరం విమానాశ్రయంలో అధికారులతో చర్చలు జరుపుతారు.

అనంతరం 2.45 గంటలకు విమానంలో బయలుదేరి తిరిగివెళ్లి కె. ఆర్. పురం అక్కడ తుపానుకు గురయిన ప్రాంతాలను దర్శించి నేరుగా హైదరాబాద్ చేరుకుంటారు. రాత్రికి హైదరాబాదులో ఉండి గురువారం ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

కేంద్ర సహాయక బృందం గన్నవరం విమానాశ్రయంలో ప్రధానికి వివరాలు అందిస్తారు. తిరిగి 1.30 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో ప్రధానికి వీడ్కోలు పలుకుతారు.

ఎలాంటి రాజకీయ తుపానునైనా తట్టుకోగలం

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, నవంబరు 29

రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ తుపానునైనా తట్టుకునే స్థితిలో వున్నామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

సచివాలయంలో ముఖ్యమంత్రిని కలుసుకున్న సందర్భంగా ఒక విలేకరి రాష్ట్రంలో తాజా రాజకీయ తుపాను గూర్చి ప్రస్తావించగా "అలాంటిదేమీలేదు. ఎలాంటి తుపానునైనా తట్టుకొనే స్థితిలో వున్నామని" ఆయన చెప్పారు.

శ్రీ రాజమల్లు రాజీనామాపై "ఆ వివాదంలోకి వెళ్ళదలుచుకోలేదు. వివరణలు యివ్వదలచుకోలేదు" అని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందని రాష్ట్రంలో వర్యటించిన జనతాపార్టీ కేంద్ర ప్రతినిధిబర్గం అభిప్రాయంపై ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తూ "వాళ్ళకేమి తెలుసు. ఈ మాటలు చెప్పడానికే ఇక్కడికి వచ్చారు. నిర్వాసితులకు సహాయపడే ఉద్దేశం వారికి లేదా" అని ఆయన అన్నారు.

బీహార్‌మంత్రి రాజీనామా

పాట్నా, నవంబరు 29

బీహార్ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ జబీర్ హుస్సేను మంత్రి పదవికి రాజీనామాచేశారు. జనతా సభ్యత్వానికి కూడా రాజీనామా చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

"మంత్రివర్గం నుండి రాజీనామా చేయాలని తన నిర్ణయం తీసుకున్నానని" నేడు ఉదయం శ్రీ హుస్సేను ఒక ప్రకటనలో తెలియజేశారు.

పి.సి.సి కార్యవర్గానికి శ్రీ రంగారెడ్డి, శ్రీ చొక్కారావు రాజీనామా?

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 29

పునర్నిర్మించబడిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్‌కమిటీ కార్యవర్గంనుండి ఆర్థికమంత్రి శ్రీ వి. రంగారెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు వైదొలగనున్నారు.

57 మందితో ఇటీవల ఏర్పాటుచేసిన కార్యవర్గంలో శ్రీ రంగారెడ్డి, శ్రీ చొక్కారావు [illegible] నిర్ణయాన్ని [illegible] కార్యాలయానికి అధికారికంగా తెలియజేశారు.

"ఆ పవిత్ర కలయిక"లో అసంతృప్తి రేకెత్తించే విధంగా పునర్వ్యవస్థీకరించబడిన కమిటీలో తాము కొనసాగలేమని పేర్కొంటూ రాజీనామా లేఖను రేపు పంపడానికి నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పి. సి. సి. అడ్‌హాక్ కమిటీ కిమంచు 4 న విజయవాడలో [illegible] జరుగుతుంది.

విశాలాంధ్ర

1977 నవంబరు 30 బుధవారం

అన్ని స్థాయిల్లో అఖిలపక్ష కమిటీలు

తుపాను, ఉప్పెన బాధితులకు సత్వర సహాయాలు అందజేయడానికి ప్రభుత్వం అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయాలని మొన్న విజయవాడలో జరిగిన వివిధ పార్టీల సంస్థల సంయుక్త సమావేశం చేసిన అభ్యర్థనను రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించడం ముదావహం.

నవంబరు 28 వ తేదీన విజయవాడలో జరిగిన ఈ సంయుక్త సమావేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, జనతాపార్టీ, స్వాతంత్ర్య సమర యోధుల సంఘం, భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం. హిందూ మహాసభ మొదలైన సంస్థలు, ఇతర ప్రముఖులు పాల్గొని నేడు తుపాను, ఉప్పెన బాధితులకు జరుగుతున్న సహాయాన్ని సమన్వయ పరచవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు సమావేశానంతరం ఒక ప్రతినిధివర్గం అప్పటికి విజయవాడలోనే ఉన్న ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. డిసెంబరు రెండవ తేదీన హైద్రాబాద్‌లో అన్ని పార్టీల, సంస్థల ప్రతినిధులను ఆహ్వానించుతామని అఖిలపక్ష ప్రజా కమిటీల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి అంగీకరించారు.

కొంత ఆలస్యంగా నైనప్పటికీ ఇటువంటి అఖిలపక్ష ప్రజాకమిటీలు ఏర్పడటం నేడు రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను ఎదుర్కోవడంలో ఎంతో ఉపయుక్తం కాగలదనడంలో ఎట్టి సందేహంలేదు

తుపాను, ఉప్పెన బీభత్సంవలన కల్గిన ఘోర విపత్తు బహిఃప్రపంచానికి తెలియడంతోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విద్యార్థులు, యువకులు, వివిధ తరగతుల ప్రజలు, ఎక్కడి కక్కడ పెద్దయెత్తున కదిలి వస్త్రాలు, బియ్యం, డబ్బు, మందులు వసూలు చేసున్నారు డాక్టర్లు స్వచ్ఛంద దళాలుగా ఏర్పడి ఉప్పెన ప్రాంతాలలో పనిచేయడానికి వస్తున్నారు. ఒకరోజు వేతనం యివ్వడానికి కార్మికులు, ఉద్యోగులు, తదితర స్థిరాదాయాలు కలవారు ముందుకు వస్తున్నారు. వాణిజ్యవర్గాలు, యితర ఉదారవంతులు శక్తికొలది సహాయం యిస్తున్నారు. ఈ సహాయాన్ని సత్వరం సమీకరించడానికి, బాధితులకు సక్రమంగా అందేటట్లుచేయడానికి, తుపాను, ఉప్పెనకుగురైన ప్రాంతాలలో స్వచ్ఛందదళాల కృషిని, అధికార అనధికార కృషిని సమన్వయపరచడానికి ఇటువంటి అఖిలపక్ష ప్రజాకమిటీలను అన్ని స్థాయిల్లోను ఏర్పరచాలి. అప్పుడే ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఈ ప్రజాసహకారాన్ని, సహాయాన్ని సక్రమంగా బాధితులకు అందజేయడానికి వీలవుతుంది.

అట్టి ప్రజాకమిటీలు లేనిలోటు అప్పుడే కనబడుతూంది. వివిధ ప్రాంతాలనుండి వస్తున్న ధన వస్తుసహాయాన్ని బాధితులకు అందజేయడానికి తగు సమన్వయ యంత్రాంగం లేకపోవడం వలన యిచ్చినవారికే యివ్వడం, మిగిలినవారికి అందకపోవడం సహాయం ఎవరికి, ఎక్కడ అందజేయాలో తెలియక పోవడం కొన్నిచోట్ల అధికారులు తమ సహజ లక్షణమైన బాధ్యతారాహిత్యాన్ని, అధికార మనస్తత్వాన్ని ప్రదర్శించడం జరుగుతున్నట్లు వింటున్నాము. అదే విధంగా విరాళాల, వసూలు సామాగ్రి వసూళ్లుకూడా మరింత విస్తృతంగా, శీఘ్రంగా సాగించవచ్చు.

అందుచే విజయవాడ సంయుక్త సమావేశం సూచించినట్లు తుపాను, ఉప్పెన బాధితుల సహాయ కృషిలో ముందుకు వస్తున్న అన్ని రాజకీయ పక్షాలతో, ప్రజాసంస్థలతో, ఇతర సాంఘిక సేవాసంస్థలతో వివిధ స్థాయిల్లో ప్రజా కమిటీలను ప్రభుత్వం ఇక ఎటువంటి ఆలస్యం లేకుండా యేర్పరచాలి. డిసెంబరు రెండవ తేదీన హైద్రాబాద్‌లో జరుగుతున్న సమావేశం ఇందుకు నాంది కావాలి. జిల్లా తాలూకా, బ్లాక్, గ్రామస్థాయిల్లో అట్టి కమిటీలను ఏర్పడేటట్లు చేయాలి ఆయా ప్రాంతాలలోనివారు, చొరవతీసుకొని అట్టి సంయుక్త సమావేశాలు జరిపి, అఖిలపక్ష కమిటీలను ఏర్పరచి, ఆ యా స్థాయిలో అధికారులతో సమావేశాలు జరిపి సహాయ కార్యక్రమాలను శీఘ్రగతిని సాగించాలి. ఇట్టి అఖిలపక్ష ప్రజాకమిటీల సలహా, సంప్రతి పులతో, సహకారంతో అధికార కృషిని సమన్వయ పరచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో అధికారులను తీక్షణం ఆదేశించుతుందని ఆశిస్తున్నాం.

తొలగించవలసిన మరో 3వేల మృతదేహాలు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, నవంబరు 28

అవిరాలు అందజేసిన లెక్కల ప్రకారం దివి సీమలో మరో మూడు వేల మృతుల మృతదేహాలు తొలగించవలసి వుంది.

దివిసీమలో బుధవారం దాదాపు ఐదు వేల మృతదేహాలను తొలగించినట్లు అధికారులు తెలిపారు. వారి అంచనా ప్రకారమే దాదాపు మూడు వేల మంది మరణించి వుంటారు. మృతదేహాలు నది ద్వారా సముద్రంలోకి వెళ్ళాక అక్కడి తీరానికి నెట్టివేయబడతాయి. దివిసీమలో మరణించిన వారి సంఖ్య 8 వేలు దాటుతుందని అధికారులు ప్రకటించారు.

చేయి. చేయి కలిపిన కీడులు, పోలీసులు

మృత దేహాల తొలగింపులో పైచేయి, పోలీసులదే అయి, వీరు కలుపుకున్న చేతులు.

మృతదేహాలు పుట్టిన ఇంగాలు నగరు ఒక పైచే పోలీసులు అప్పగించారు. అందే పేట టి. పుష్పరావు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహణం ముగియనున్నది. ఆయనని మరణం చేయవలసిందిగా తాను సహాయం చేసినట్లు సబ్. డి. శ్రీ యస్. పీరనాయుడు రెడ్డి తెలిపారు.

10,559 మంది మృతి

రాష్ట్రంలో తుపానువల్ల 10,559 మంది మరణించారని ముఖ్యమంత్రి ప్రకటించారు

దివి తాలూకాలో 8 వేల మంది, కృష్ణా జిల్లాలో, ఒంగోలు, యితర ప్రాంతాలలో కలిసి 1000 మంది, గుంటూరు జిల్లాలో 1519 మంది, ప్రకాశం జిల్లాలో 40 మంది మరణించారని అయన ప్రకటించారు. గుంటూరు జిల్లాలో 15 వేలమంది మరణించారు. తాలూకా వారీగా నష్టాలు ప్రకటించారు. గుంటూరు జిల్లాలో మొత్తం 8 వేల మంది మరణించారు. అందులో 2 వేల మంది పోలీసులు అప్పగించారు. అందే పేట టి. పుష్పరావు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహణం ముగియనున్నది. ఆయనని మరణం చేయవలసిందిగా తాను సహాయం చేసినట్లు సబ్. డి. శ్రీ యస్. పీరనాయుడు రెడ్డి తెలిపారు.

విజయవాడలో విరాళాలు

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్

విజయవాడ, నవంబరు 29

విజయవాడ, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు తుపాను బాధితులకు రు. 6000 విలువగల 500 దుప్పట్లు వసూలు చేసి పంపుతున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జాన్ధరరావు తెలియజేశారు.

ఆంధ్ర జింఖానా

విజయవాడలోని ఆంధ్ర జింఖానా, తుపాను సహాయనిధికి రు. 5000 లను మంత్రి శ్రీ తనుమోలు వెంకట్రావుద్వారా పంపినట్లు గౌరవ కార్యదర్శి శ్రీ వి. మాధవరావు తెలిపారు.

సింధీ కమ్యూనిటీ సభ్యులు

విజయవాడలోని సింధీ కమ్యూనిటీ సభ్యులు గుర్తునాన్ జయంత్యుత్సవాలను రద్దు చేసుకొని తుపాను బాధితులకు 300 బ్లాంకెట్లు పంచుతున్నట్లు సింధీ పంచాయత్ కార్యదర్శి తెలియచేశారు.

పాపులర్ మా మార్ట్

విజయవాడలో తుపానుబాధితులకుతోడ్పడుటకు పాపులర్ మూవీస్ గ్రూపు సంస్థలు ఈ నెల 24 నుండి 30 క్వింటాళ్ళ బియ్యం పంచిపెట్టాయని ఈ సంస్థ తరపున శ్రీ చుక్కపల్లి పిచ్చయ్య ప్రకటించారు.

ఎన్.జి.ఓ. అసోసియేషన్

సముద్రపు ఉప్పెన, తుపానువల్ల నష్టపడిన ప్రాంతాల లోని ప్రజలను ఆదుకోవడానికి ఆంధ్రజాతి యావత్తూ ఏక వ్యక్తిగా నిలిచి సహాయపడాలని, విపత్కర్తవ్యహణతోపాటు ప్రభుత్వం అప్పజెప్పిన ఏ సహాయ కార్యక్రమాన్నియినా, సంతోషంగా నిర్వహించవలసిందిగా ఎన్.జి.ఓ.లు నిర్ధారంగా వున్నారని పశ్చిమ కృష్ణా ఎన్.జి.ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొంది వెంకటేశ్వరరావు తెలియచేశారు. రాష్ట్ర సంఘం ఆదేశంమేరకు ఒక రోజు వేతనం సభ్యులంతా విరాళంగా యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్

తుపాను వల్ల జరిగిన ధన, ప్రాణ నష్టం పట్ల ఆంధ్ర ప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కేశవరావు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

కంటింజెన్సీ ఉద్యోగుల సంఘం ప్రకటన

ఈ తుపానునుండి బయటపడ్డ వేలాది కంటింజెన్సీ ఉద్యోగులకు కూడా ఒక నెల జీతం అడ్వాన్సుగా యివ్వాలని కంటింజెన్సీ ఉద్యోగుల పశ్చిమ కృష్ణాశాఖ అధ్యక్షులు శ్రీ ఎ. పి. రంగారావు ప్రకటించారు. తుపానులో మరణించిన వారిపట్ల ఈ సంఘం తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది.

డెయిరీ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్

ఇటు ఉద్యోగులకు మాదిరిగా నష్టపడిన డెయిరీ కార్పొరేషను కార్మికులకు రు. 250 ఎక్స్‌గ్రేషియా యివ్వాలని, సీ.డి.ఎస్. పూర్తి జీతాలు యివ్వాలని సమర్పించిన మెమోరాండంపై యింతవరకు ఎటువంటి చర్యా తీసుకోలేదని డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిన చంద్రశేఖర్ అజాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉచితంగా పాలు సప్లయి చెయ్యాలని మంత్రి శ్రీ రాజారాం ఇచ్చిన ఆదేశం కూడా మేనేజ్‌మెంటు అమలు పెట్టలేదని అయన తెలిపారు.

ఎక్స్‌గ్రేషియా దెల్లించాలన్న యూనియన్ కోర్కెను కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ పంచాపత్యన్నారాయణ, శాసనమండలి సభ్యులు శ్రీ పై. వి. కృష్ణారావు బలపరుస్తూ ఒక ప్రకటన చేశారు.

యన్.సి.మరియు యన్.టి. రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్

రైల్వే ఉద్యోగులు దాదాపు అందరూ తుపానుకు గురియయ్యారని ఈ అసత్వమయంలో సి. డి. యస్. మొత్తం ఒకేసారి అందజేయాలని అలిండియా షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి రైల్వే మంత్రిని కోరింది. అలా సాధ్యం కానిచో రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి కేటాయించిన రు. 15 కోట్ల డబ్బునుండి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని డివిజనల్ కార్యదర్శి శ్రీ టి. చిత్తరంజన్‌దాస్ కోరారు.

నాల్గవ తరగతి ఉద్యోగులకు విజ్ఞప్తి

తుపాను బాధితుల సహాయనిధికి ఒకరోజు వేతనం యివ్వవలసిందిగా పశ్చిమ కృష్ణా జిల్లా ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషను ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

ఏడులవాగులో స్నానానికి వెళ్ళిన ఇద్దరు బాలికల మృతి

హైదరాబాదు, నవంబరు 29

కొత్తగూడెం సబ్‌డివిజన్‌లోని ఏడులవాగులో ఈనెల 27 వ తేదీన స్నానానికి వెళ్ళిన ఇద్దరు బాలికలు మృతి చెందారు.

కొత్తగూడెం వెనుక బడిన తరగతుల హాస్టల్‌కు చెందిన 19 మంది బాలికలు ఒకరోజు ఉదయం కిలోమీటరు దూరంలోవున్న ఏడులవాగులో బట్టలు శుభ్రం చేసుకొని స్నానం చేసేందుకు వెళ్ళారు. వారిలో ఇద్దరు బాలికలు 10 మంది 13 సంవత్సరాల వయస్సు కలిగినవారు మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఏటిలో ఈదుతుండగా మరణించారు.

మరొక బాలిక (13) స్పృహతప్పి పడిపోగా (12) కరకట్టపై (12)వ బాలిక మృతి చెందారు.

తుపాను బాధితుల సహాయార్థం దాతల విరాళాలు

విజయవాడ, నవంబరు 29

విజయవాడ లక్ష్మి ఏజెన్సీస్, దేవీ ఎంటర్ ప్రైజెస్ సిబ్బంది ఒకరోజు వేతనం యివ్వాలని నిర్ణయించారు.

తుపాను బాధితుల సహాయార్థం కరీంనగర్ జిల్లాలోని 3 వ తరగతి ఉద్యోగులు నుండి రు. 10 చొప్పున, 4 వ తరగతి ఉద్యోగుల నుండి రు. 5 చొప్పున వసూలుచేసి ముఖ్యమంత్రి నిధికి పంపాలని జిల్లా వైద్య ఉద్యోగుల సంఘం నిర్ణయించింది.

హైదరాబాద్ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ రు. 3 లక్షలు సహాయనిధికి విరాళంగా యిచ్చింది.

మద్రాసు ఇండియన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ యం. వి. సుబ్బారావు రు. 3 లక్షలు విరాళం యిచ్చారు.

హైదరాబాద్ రేస్‌క్లబ్ ట్రస్టీ సి బోర్డు చైర్మన్ శ్రీ గులాం అహ్మద్ (క్లబ్ తరపున) రు. 3 లక్షలు విరాళం యిచ్చారు.

రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ రు. 1 లక్ష విరాళంగా యిచ్చింది.

హైద్రాబాద్ పబ్లిక్‌సుల్తాను టొబాకో సంస్థ చైర్మన్ శ్రీ అర్.కె. అజర్ రు. 1 లక్ష విరాళంగా యిచ్చారు.

సికింద్రాబాద్ పాత్రికేయుల సిటిజన్ మిసరల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ కె. చెన్నవీరప్ప రు. 50 వేలు విరాళంగా యిచ్చారు.

మద్రాసు తెలుగు సినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పబ్లిక్ ఛారిటీ ట్రస్టు చైర్మన్ శ్రీ కె. జగ్గయ్య రు. 50 వేలు విరాళంగా యిచ్చారు.

ఆంధ్రా యూనివర్శిటీ కంట్రోలర్ శ్రీ యస్. సీతారామయ్య రు. 25 వేలు విరాళంగా యిచ్చారు.

ప్రాగాటూల్స్ ఉద్యోగులు రు.25 వేలు, షా వాలెస్ కంపెనీ రు. 25 వేలువిరాళంగా యివ్వడం జరిగింది.

హైద్రాబాద్ మార్క్‌ఫెడ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యస్. సంజీవరావు (ఉద్యోగం తరపున) రు. 10 వేలు రాష్ట్ర కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ టి. పురుషోత్తమరావు రు. 10 వేలు, ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అండ్ పల్పెంట్స్, కమిషన్ ఏజెంట్స్ రూ 10 వేలు విరాళంగా యిచ్చారు.

హిందూస్తాన్ స్టీల్స్‌చే 20 టన్నుల జింకు షీట్లు

తుపానుకు గురైన వారి ఇళ్ళను పునర్నిర్మించేందుకుగాను హైదరాబాద్‌లోని హిందూస్తాన్ స్టీల్స్ సంస్థ 20 టన్నుల జింక్ షీట్లను పంపింది.

రు. 1 లక్ష వసూలుచేసి సహాయ నిధికి పంపాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆఫీసర్లు, సిబ్బంది అసోసియేషన్లు నిర్ణయించాయి. అలానే తుపాను బాధితులకు చీరెలు, పంచెలు, దుస్తుల్లు కూడా పంపిణీ చేయాలని నిర్ణయించింది.

ఇ. సి. ఐ. యల్. ఉద్యోగుల యూనియన్ నిస్సా గవర్నర్‌కు కలుసుకుని రు. 1 లక్ష చెక్కును సమర్పించింది.

డిసెంబరు 1 వ తేదీ జరిగే వసూళ్ళను (వస్త్రాలు మినహా) సహాయనిధికి పంపాలని రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి, ఎగ్జిబిటర్ల అసోసియేషన్ సభ్యుల సంయుక్త సమావేశం నిర్ణయించింది.

తుపాను బాధితుల సహాయార్థం ఒక రోజు వేతనం విరాళం యివ్వవలసిందిగా పోస్టుమాస్టర్ జనరల్, టెలీ కమ్యూనికేషన్ జనరల్ మేనేజరులు తుపానుకు గురికాని ప్రాంతాలలో పని చేస్తున్న తంతితపాలా ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

సహాయ నిధికి ఒకరోజు వేతనం యివ్వాలని రహమాన్ ఎ. రక్కాన్ ఉర్దూ దిన పత్రిక ఉద్యోగులు నిర్ణయించారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రు. 1 లక్ష, ఫ్యాక్టరీ ఉద్యోగులు ఒకరోజు వేతనం రు. 50 వేలు విరాళంగా యిచ్చారు.

హోటల్ యజమానులనుండి, వేతనములనుండి విరాళాలు వసూలు చేయడానికి గుంటూరులోని హోటల్ యజమానులు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

దబ్బురూపంలో వస్తువుల రూపంలో, శక్తికొద్దీ విరాళాలు యివ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వెంట్స్ అసోసియేషన్ తన సభ్యులకు విజ్ఞప్తి చేసింది. సహాయ కార్యక్రమాల్లోకూడా పాల్గొనాలని అభికోరింది.

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ వర్క్‌ఛార్జిడ్ ఉద్యోగులు ఒక రోజు వేతనం విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఒక రోజు వేతనం యివ్వాలని నిర్ణయించారు.

శ్రీ ఎస్ వెంకటరత్నం ప్రకటన

హైదరాబాద్‌నుండి తుపాను బాధితులున్న ప్రాంతాలకు విరాళంగా యిచ్చిన వస్తువులను పునరితంగా చేరవేసేందుకు గాను హైదరాబాద్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ 50 ట్రక్కుల సౌకర్యం కల్పిస్తుందని సహాయ కార్యదర్శి శ్రీ యస్. వెంకటరత్నం పత్రికా ప్రకటించారు.

తాము ఒక ట్రక్కు నిండా మెడికల్ డ్రగ్‌లు, మరొక ట్రక్కునిండా దుప్పట్లు విజయవాడకు పంపామని అయన తెలిపారు.

వస్తువులను రవాణా చేయగోరే అన్ని సంస్థలు పోస్ట్ నెం 58079 పై అసోసియేషన్‌ను సంప్రదించినట్లయితే ఉచితంగా ట్రక్కులు సరఫరా చేస్తుందని అయన తెలిపారు.

రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి కార్పొరేషన్ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

హైదరాబాద్‌లో మిఠాయి వ్యాపారి శ్రీ జి. పుల్లారెడ్డి, రాష్ట్రపతి శ్రీ సంజీవ రెడ్డికి రు. 10 వేల విరాళాన్ని అందజేశారు.

విజయవాడ వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్, అయన ఆఫీసు సిబ్బంది ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

ఖమ్మంజిల్లా పరిషత్తు ఉద్యోగుల విరాళం

ఖమ్మంజిల్లా పరిషత్తు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ తరపున తుపాను బాధితుల సహాయార్థం రు. 1000 చెక్కును ముఖ్యమంత్రి నిధికి పంపినట్లు యూనియన్ నాయకులు శ్రీ యం. సూర్యనారాయణ తెలిపారు.

ఖమ్మం వాణిజ్యమండలి రైస్‌మిల్లర్ల విరాళం

తుపానుబాధితుల సహాయార్థం రు. 36 వేలు విరాళంగా యివ్వడంతోపాటు వారికి ఆహారం, వస్త్రాలు, పరికరాలువంటి వస్తు రూపంలో కూడా సహాయం అందజేయాలని ఖమ్మం వాణిజ్యమండలి, జిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లు నిర్ణయించినట్లు మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీగెల్లా కేశవరావు తెలిపారు.

ధాన్యపు మార్కెట్ ఎద్దుబండ్ల సంఘంచే

తుపాను బాధితుల సహాయార్థం రు. 316 లు విరాళంగా యివ్వాలని ధాన్యపుమార్కెట్ ఎద్దుబండ్లసంఘం నిర్ణయించింది.

యువజన సమాఖ్యచే ఆహారం, మందుల సరఫరా

విజయవాడ, నవంబరు 28

కాళేశ్వరరావుమార్కెట్ జనరల్ మర్చంట్ పెడిటర్స్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ తుపాను బాధితుల సహాయార్థం 41 బస్తాల కిరాణాలు, 6 బస్తాల చియ్యం, 5 అరటి గెలలు, సహాయం అందించారు.

బందరులో హిందూకాలేజి క్యాంపులో జిల్లా యువజన సమాఖ్య 7 బస్తాల కిరాణాయలుఅఖిల పక్ష కమిటీకిలందజేసింది.

దివిసీలూకా కోడూరు, కొత్తపాలెం, మాచవరం, రామచంద్రపురం, అవనిగడ్డ గ్రామాల్లో జిల్లా విద్యార్థి ఫెడరేషన్ యువజన సమాఖ్య మార్కెట్ ఏజెంట్స్ తుపాను బాధితులకు చియ్యం, కిరాణాయలు, వస్త్రాలు పంచారు.

అవనిగడ్డలో మూడున్నర బస్తాల చియ్యం 13బస్తాలకిరాణాయలుకాళేశ్వరరావుమార్కెట్ వారు అందించారు.అవనిగడ్డనుండి పట్టణానికి తరలుచున్న గ్రామాలలో ఈరోజు నుండి తిరిగి తాము స్వయంగా పంపటానికి స్థానికయువజన విద్యార్థి కార్యకర్తలు గ్రామాలకు చియ్యం, కిరాణాయలు, బట్టలు మందులు తీసుకుని వెళుతున్నారు.

బందరు తాలూకా తుపాను బాధితుల అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు శ్రీ తుప్పా వెంకట రామశాస్త్రి కాళేశ్వరరావు మార్కెట్ వారికి తమ ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు.

తుపాన్ మామూళ్ళు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, నవంబరు 29

సాధారణ పరిస్థితిలో మామూళ్ళ వసూలు చేసే విద్యుత్ శాఖలోని కొంత మందికి తుపాని వరప్రసాదంలా లభించింది.

గృహాలకు విద్యుత్ కనెక్షను యివ్వాలంటే పది రూపాయలు, షాపులకు ఇవ్వాలంటే 50 రూపాయలు. కిళ్ళీ కొట్టులు యివ్వాలంటే రు. 25 లు ఇవి నిర్ణీతమైన మామూళ్ళు" విద్యుత్‌శాఖలో పనిచేసే ఒక యింజనీయరు కనెక్షను యిచ్చారు. అదే వీధిలో యితరులకు యివ్వలేకపోయారు. ఒక కాలనీలో కనెక్షను యిచ్చారు. అదే కాలనీకి ఎదురుగా వున్న యిళ్ళకు యివ్వలేక పోయారు.

చిత్తశుద్ధితో పనిచేసే సిబ్బంది ఉన్నా "మామూళ్ళు" సిబ్బంది మాత్రం తుపానులో కూడ తమ అలవాటు మానలేదు.

భీమవరం తాలూకాలో పంటలు, నారుమళ్ళకు నష్టం

భీమవరం, నవంబరు 29

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తాలూకాలో తుపానుకు గురైన ప్రాంతాలలో లఘు పరిశ్రమల మంత్రి శ్రీ పై. నారాయణస్వామి పర్యటించారు.

కొల్లేరు తీర ప్రాంతం ఆకివీడు, దాని చుట్టుపట్ల గ్రామాలు దెబ్బతినాయి, చెరువు మిల్లి, యేలూరుపాడుల్లో పర్యటించారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ డి. వీరయ్య, తహశీల్‌దారు శ్రీ యం. రాంబాబులు మంత్రి వెంట వున్నారు.

తాలూకాలో నమోదు రు. 1 కోటి 28 లక్షలు విలువయిన పంటలు నష్టపోయినట్లు, తాత్కాలిక అంచనా అని, 40 వేల ఎకరాలకు సరిపడే నారుమళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు 20 లక్షలు నష్టపోయారని, ఫలితంగా వారు అనేక ఇబ్బందులకు గురయ్యారని తహశీల్‌దారు శ్రీ రాంబాబు మంత్రికి తెలిపారు.

చెరుకువాడలో ఒకరు మృతి

చెరుకువాడలో ఇంటి గోడ కూలి శ్రీ పి. పైడయ్య అనే వ్యక్తి మరణించాడు. ఆయన భార్య శ్రీమతి ముసలమ్మకు కలెక్టర్ పంజూరు చేసిన రు. 500 లను మంత్రి అందచేశారు. మరో రు. 500 అర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి హామీ యిచ్చారు.

శాసనసభ్యులు శ్రీ డి. వీరయ్య మూడు మీరకు అమెకు వృద్ధాప్యపు పింఛను మంజూరు చేయడానికి తహశీల్‌దారు అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు.

మధ్యాహ్నం శ్రీ నారాయణస్వామి, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అందే రాఘవరావు, సబ్ కలెక్టర్ శ్రీ సి. కృష్ణారావులతో కలసి భీమవరంనుండి తాడేరు, వేలపూడి గ్రామాల మీదుగా సర్పవరం తాలూకాలో పర్యటించి అక్కడి నష్టాలను పరిశీలించారు.

యువజన నాయకులు శ్రీ తె. ప్రభాకరరావు, విన్సా కోదేరు డ్లాపు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పివి వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు, పట్టణ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ పురేశ తదితరులు తుపాను నష్టాలను మంత్రి దృష్టికి తెచ్చారు.

హోమియో వైద్యులకు విజ్ఞప్తి

తుపాను బాధితుల సహాయ నిధికి ఒక్క రోజు ఆదాయాన్ని నిరాటంకంగా ఇవ్వవలసిందిగా రాష్ట్రంలోని హోమియో వైద్యులందరికి విజయవాడ హోమియోపతి కల్చరల్ సొసైటీ కన్వీనర్ శ్రీ సూర్యప్రకాశరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

పెనుతుపానుకు తణుకు తాలూకాలో పడిపోయిన అరటి తోటలు

నిరశన దీక్షలోవున్న లంగర్ కార్మిక నాయకుల అరెస్టు

యజమానితో మార్క్సిస్టు నాయకుల కుమ్మక్కు

నెల్లూరు, నవంబరు 28

గతనాలుగురోజులుగా నిరశన దీక్ష కొనసాగిస్తున్న లంగర్ సిగార్ యూనియన్ (ఐయన్‌టియుసి) అధ్యక్షులు (శ్రీ) షేక్ మహబూబ్ ను నిన్నరాత్రి గం. 10.00 ల సమయంలో పోలీసులు అరెస్టుచేశారు. మరో పదిమంది లంగర్ కంపెనీ కార్మికులను కూడా (వీరందరూ ఐ.యన్.టి.యు.సి. కిచెందినవారే) అరెస్టు చేశారు. నిరశన దీక్ష కొనసాగిస్తున్న షేక్ మహబూబ్‌పట్ల ప్రజల సానుభూతి అరోజు కారోజు పెరుగుతున్నందున పోలీసులు యీ అరెస్టులకు పూనుకున్నారు. ఐ.ఎన్.టి.యు.సి. కార్మికులు డిమాండ్లపట్ల ప్రజల సానుభూతి పెరుగుతోంది. కార్మికులు కొనసాగిస్తున్న పోరాటంలో సి.ఐ.టి.యు, మార్క్సిస్టుపార్టీ నాయకులు అనుసరిస్తున్న పాత్రను ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అందుచేత సి.ఐ.టి.యు. నాయకులు, నెల్లూరు పట్టణంలో మార్క్సిస్టుపార్టీ నాయకులుగా పిలువబడుతున్న వి. మాల్కొండారెడ్డి, వి. శ్రీహరి, లంగర్ ఫ్యాక్టరీ యజమానితో నిన్న బహిరంగంగానే సంప్రదించి, నిరశనదీక్ష చేస్తున్న షేక్ మహబూబ్‌ను అరెస్టు చేయించవలసిందిగా కోరారు. మాల్కొండారెడ్డి, శ్రీ హరి, లంగరు ఫ్యాక్టరీలో యజమానితో గంటల తరబడి సంప్రదింపులు జరిపారు. దాని పర్యవసానంగానే నిన్న రాత్రి యీ అరెస్టులు జరిగాయి. అయినా, మరో 50 మంది అరెస్టవ్వడానికి కార్మికులు ముందుకు వచ్చారు. తమకు తాముగా అరెస్టు కావడ్డని పోరాట కమిటీ సలహా యిచ్చింది. పట్టణ సి. ఐ. టి. యు. నాయకులు నిర్వహిస్తున్న చిత్ర స్వభావంతో హడిసి పాత్రను నెల్లూరు ప్రజలు యీపస్మాంతీ యిప్పుడు తెలుసుకుంటున్నారు.

సంఘీభావ ప్రదర్శన

లంగరు చుట్టల కార్మికుల కోర్కెలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ కార్మికుల పోరాట కమిటీ ఆధ్వర్యాన ఈనెల 24వ తేదీన ఇక్కడ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన ఫ్యాక్టరీవద్దనుండి డి. ఎ. సి. వి. విగ్రహం వద్దకు సాగింది.

అనంతరం న్యాయవాది శ్రీ సి. వి. నరసింహం అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీపి. రామకోటయ్య, స్వతంత్ర ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎన్. కృష్ణయ్య, జిల్లా కాంగ్రెసు నాయకులు, ఆదిమ జాతుల సంఘం నాయకులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, మాజీ విప్లవ కమ్యూనిస్టు కమిటీ ప్రతినిధి శ్రీ సుందర చెన్నయ్య, జిల్లా ఐ.యన్.టి.యు.సి, లంగరు చుట్టల కార్మిక యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ యన్. వి. కృష్ణారెడ్డి తదితరులు కార్మికుల పోరాటాలను బలపరుస్తూ ప్రసంగించారు.

డిమాండ్ సాధనమై ఐక్య పోరాట కమిటి ఆధ్వర్యాన 35రోజులనుండి శాంతియుతంగా కార్మికులు ఆందోళన చేస్తుండగా మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన గల యూనియన్ కార్మికులను నష్టదాయకమైన ఒప్పందం చేసుకోవటమే కాక,కార్మికుల

గంగా-కావేరి సంధాన పథకం: ప్రధాని సుముఖత

విశాఖపత్రికాగోష్ఠిలో కేంద్రమంత్రి శ్రీ చాందూరాం వెల్లడి

విశాఖపట్నం, నవంబరు 29

స్వదేశీ జలమార్గాల అభివృద్ధి గంగా-కావేరి అను సంధాన పథకం ప్రధాన విషయానికి సంబంధించి. ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ సుముఖంగా వున్నట్లు కేంద్ర నౌకా, రవాణామంత్రి శ్రీ చాందూరాం తెలిపారు.

ఇందుకు పెద్ద యెత్తున పెట్టుబడులు అవసరమైనప్పటికీ దానికి ప్రధాని సానుకూలతను వ్యక్తంజేశారని ఆయన నిన్న యిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

స్వదేశీ జలమార్గాలను అభివృద్ధిపరచే విషయాన్ని పరిశీలించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, 5200 కిలోమీటర్ల నౌకాయానానికి వీలుగా వున్నట్లు కనుగొన్నప్పటికీ అందులో 1700 కిలోమీటర్లు మాత్రమే వినియోగించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

నౌకా కంపెనీలకు హెచ్చరిక

నౌకా అభివృద్ధి నిధి కమిటీ అందజేసిన రుణాలను దుర్వినియోగం చేసినట్లయితే తీవ్రవర్యలుతీసుకోవటం జరుగుతుందని శ్రీ చాందూరాం నౌకా కంపెనీలకుహెచ్చరించారు.

కొన్ని నౌకా కంపెనీలు రు. 24 కోట్లు ఋణాలను దుర్వినియోగం చేసినట్లు తనకు ఫిర్యాదులందాయని ఆయన తెలిపారు.

నౌకా యజమానులు నౌకలు ఋణం కొనుగోలు చేయడానికి రుణాలు ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వంరు. 500కోట్లనిర్ధేశించిందని ఆయన పేర్కొన్నారు.

షెడ్యూలు కులాల, జాతులవారి పరిస్థితులపై కమిషన్

షెడ్యూలు కులాల, జాతులవారికి సంబంధించిన సర్వీసు పరిస్థితులు, యితర విషయాలపై పరిశీలన జరిపేందుకు కేంద్రప్రభుత్వం కమిషన్‌ను నియమిస్తుందని శ్రీ చాందూరామ్ తెలిపారు.

షెడ్యూలు కులాలకు రిజర్వు చేసిన అన్ని ఉద్యోగాలను ఈ ఏడాది ప్రభుత్వం భర్తీ చేస్తుందని, తగిన అభ్యర్థులు దొరికేవరకు వాటిని ఖాళీగా వుంచడం జరుగుతుందని ఆయన వెల్లడించాడు.

కొత్త షిప్‌యార్డుల అవశ్యకత

దేశంలో మరో రెండు కొత్త షిప్‌యార్డులను నిర్మించాల్సిన అవశ్యకత వుందని తాను భావిస్తున్నప్రసన్నాడు.

గుజరాత్‌లోని హజారియాలోను, ఒరిస్సాలోని పరదీప్‌లోను నిర్మించ తలపెట్టిన యార్డులకు సంబంధించిన ప్రాజెక్టు నివేదికలను వివరంగా రూపొందించడానికి ఒక సంవత్సరం పడుతుందని ఆయన తెలిపారు.

విశాఖ పెటరిహార్బర్‌లో ఆఫ్ షోర్ డ్రిల్లింగు రిగ్గులను నిర్మించినట్లయితే తక్కువ పెట్టుబడి అవసరమవుతుందని హిందూస్థాన్ షిప్‌యార్డ్ చైర్మన్ శ్రీ రామ్‌నాథ్ తెలిపారు.

తంతి తపాలాశాఖ

గూడూరులో ఇన్‌టర్నల్ వాటర్ సప్లయి మరియు శానిటరీ ఏర్పాట్లతో సహా హెచ్. పి. ఒ. బిల్డింగ్‌నకు మూలాగ ఎక్స్‌టెన్షన్ నిర్మాణం కొరకు సీలువేసిన అయిటం రేటు టెండర్లు గుర్తింపబడిన అర్హతగల కాంట్రాక్టర్ల నుండి 7-12-77 సాయంత్రం 3-00 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సివిల్ డివిజన్, పి అండ్ టి నెం. 40-13-4 చంద్రమౌళిపురం, విజయవాడ, 520010 వారిచే కోరబడుచున్నవి. ఎస్టిమేషన్ మొత్తం రు. 1,52,000/- ఎర్నెస్ట్ మనీ రు. 800/- కాంపరిమితి 10 నెలలు టెండరు ఫారముల కొరకు రు. 31-20 పై చెప్పున చెల్లించి ప్రస్తుత ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటు మరియు ఎన్‌లిస్టు మెంటు ప్రూఫు దాఖలు చేసి కార్యాలయం నుండి 6-12-77 పరకు అన్ని పని రోజులలోనూ పొందవచ్చును. వివరాలకు 30-11-77 నాటి ఇండియన్ ప్రెస్ జర్నల్ చూడండి.

davp 710 (681) 77

గ్రామ పంచాయతీ కార్యాలయం

అవంట తేదీ 21-11-77

Roc. No 455/177, A 1

టెండరు నోటీసు

అవంట గ్రామ పంచాయతీ ప్రజారోగ్య నిబ్బందికి అవసరమైన సబ్బులు-చెప్పులు, బ్లీచింగ్, యూనిఫారం దుస్తులు వగైరాలయాచేసి సప్లయిచేయుటకు ఈ క్రింది సంతకపుపాచునాని, లేక వారిచే అనువదింపబడిన మరొకరుచేగానితె 8-12-77న తేదీ గురువారం మధ్యాహ్నం 2-00 గంటలు టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 4-00 గంటలకు హాజరయిన టెండర్దార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు రు. 50/- లు ధరావత్తు చెల్లించినచో తప్ప దాఖలుచేయుటకు యితరులు కార్యాలయం పని చేయువేళలయందు రెలుసుకొనవచ్చును.

కార్య నిర్వాహణాధికారి

అవంట గ్రామ పంచాయతీ

పేదలకు కేటాయించిన భూములు దాఖలు పరచని కేసులు

న్యూఢిల్లీ, నవంబరు 29

గత ప్రభుత్వ హయాంలో భూమిలేని పేదలకు కేటాయించిన వారికిభూములు దఖలు పరచని కొన్నికేసులు ప్రస్తుత ప్రభుత్వ దృష్టికి వచ్చాయని నిన్న లోక్‌సభప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సూర్జిత్‌సింగ్ బర్నాలా తెలిపారు.

డా. సుశీలా నయ్యర్‌కు మంత్రి సమాధానమిస్తూ, కొద్దిరోజులక్రితం భూసంస్కరణలపై కేంద్రకమిటీ సమావేశం జరిపిందన్నారు భూమి లేని వారికి భూమి కేటాయింపు విషయం కూడా చర్చించ మన్నారు.

భూమి లేనివారికి కేటాయించే ముందుగానే ఆ భూములను బాగు చెయ్యాలని చెప్పారు. నిరుద్యోగ వ్యవసాయ గ్రామ్యుయేట్లు, వ్యవసాయ కార్మికులలో కలిపి"ప్రకటేత్రాలు" ఏర్పాటుచేసే ప్రతిపాదన వుందా అని శ్రీ కుమారి అనందన్ ప్రశ్నించగా అటువంటిదేమీ లేదని శ్రీ బర్నాలా చెప్పారు.

పోరుమామిళ్ళలో విద్యార్థుల ఆందోళన

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై శ్రీ ఈశ్వరరెడ్డి విమర్శ

కడప, నవంబర్ 29

కడపజిల్లా పోరు మామిళ్ళ జూనియర్ కాలేజీలో సెలుగు నెలలక్రితం సస్పెండ్ చేసిన ఎడుగురు లెక్చరర్లస్థానే కొత్తవారిని నియమించటంలో ప్రభుత్వ అలక్ష్య వైఖరి పట్ల తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి విద్యాశాఖ డైరెక్టర్‌కు ఒక టెలిగ్రామ్ పంపించారు.

కొత్త లెక్చరర్లను నియమించక పోవటం వల్ల విద్యార్థులు చదువులు పాడయి పోతున్నాయని శ్రీ ఈశ్వరరెడ్డి తెలియ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అన్ని విద్యా సంస్థలలో సమ్మె జరగటంతో బాటు రిలేనిరాహారదీక్షలుకూడాప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆఫీసులలో పని స్తంభించి పోయింది.

పరిస్థితి విషమించక ముందే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోనట్లయితే ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని శ్రీ ఈశ్వరరెడ్డి తెలియచేశారు. తాజా సమాచారం ప్రకారం పోరుమామిళ్ళలో ప్రస్తుతం బంద్ జరుగుతున్నదని, ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయిందని శ్రీ ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు.

విజయనగరం జూట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం

విజయనగరం, నవంబరు 29

గత జులైలో 18 న మూతపడిన విజయనగరంలోని ఈస్టుకోస్టు కమర్షియల్ కంపెనీ జూట్ ఫ్యాక్టరీని మేనేజ్‌మెంట్, వర్కర్స్ యూనియన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ఫలితంగా యీనెల 24 వ తేదీనుండి పునఃప్రారంభించారు.

గతంలో స్థానిక స్థాయిలో, కార్మికశాఖ స్థాయిలో, మంత్రుల స్థాయిలో మధ్యవర్తిత్వ సంప్రదింపులు మేనేజిమెంట్ మొండివైఖరి ఫలితంగా ఫలప్రదం కాలేదు. ప్రతి కార్మికునికి నెలకు రు.300లు, జూట్‌బోర్డు 1975లో నిర్ణయించిన ప్రకారం బకాయిలు చెల్లించనిదే ఫ్యాక్టరీలో ప్రవేశించరాదని వర్కర్స్ యూనియన్ ప్రకటించింది.

ఫలితంగా ఫ్యాక్టరీ మూతపడి 600 మంది కార్మికులు నిర్వాసితులయ్యారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ ఎ. అప్పన్నదొర చొరవ తీసుకుని మేనేజ్‌మెంట్‌కు, యూనియన్‌కు మధ్య ఒప్పందం తీసుకురావటంలో విజయవంతులయ్యారు.

ఈ ఒప్పందం ప్రకారం నవంబరునుండి ఏప్రిల్ వరకు కార్మికులకు రు. 270 లు యిస్తారు. 1978 ఏప్రిల్ నుండి రు.300లు యిస్తారు. దాదాపు రు. 3 లక్షల మేరకు వుండే బకాయిలు కోల్పోయేందుకు వర్కర్సు యూనియన్ అంగీకరించింది. ఈ బకాయిల స్థానే ప్రతి కార్మికునికి రెండు వాయిదాలలో ఒక మొత్తం రు. 100లు యిచ్చేందుకు మేనేజిమెంటు అంగీకరించింది. ఈ ఒప్పందముపై మేనేజిమెంటు తరపున శ్రీ ఎస్. కె. కెడియ, శ్రీ ధానకా, శ్రీ తివారీలు, యూనియన్ తరపున శ్రీ అప్పలనాయుడు,శ్రీ ఎ. ప్రకాశరావులు సంతకాలు చేశారు.

ఆరవ ప్రణాళికలో సార్వజనీన ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత

కేంద్ర విద్యామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 29

వచ్చేప్రణాళికలో సార్వజనీన ప్రాథమిక విద్యకు అధికతర ప్రాధాన్యత యివ్వబడుతుందని నిన్న లోక్‌సభలో విద్యామంత్రి దాక్టరు ప్రతాపచంద్ర చందర్ చెప్పారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖంగా నిధి కేటాయించవలసిందిగా ఆయన ప్రణాళికా సంఘాన్ని యిదివరకే కోరాడు.

అనేక రాష్ట్రాలు ప్రాథమిక విద్యను నిర్బంధం చేసినా, అవులు సంతృప్తికరంగా జరగడం లేదని శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

రాష్ట్రాలలో విద్యా కార్యక్రమాలు సక్రమంగా అమలుజరక్కపోవడానికి నిధులులేవని చెప్పడాన్ని తాను అంగీకరించనని అన్నాడు.

కేరళ ప్రభుత్వం విద్యా కార్యక్రమాలకు 40 నుండి 46 శాతం వరకు బడ్జెట్ కేటాయింపుపుందనీ, అక్కడ నూటికి నూరుమంది ఎన్‌రోల్ చెయ్యబడ్డారని అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టడానికి అంగీకరించడం అవసరమని అన్నారు.

వచ్చే ప్రణాళికాకాలంలో యీ కార్యక్రమానికి తగిన కేటాయింపులు ప్రణాళికా సంఘం కేటాయించేటట్లు చూస్తామని మంత్రి హామీ యిచ్చారు.

దేశం అంతటిలోను విద్యాబోధనలో ఒకే పద్ధతి ప్రవేశపెట్టాలని భావిస్తున్నారా అన్న ప్రశ్నకు అర్థికర్ 30 ని దృష్టిలో వుంచుకుని అది చెయ్యడం సాధ్యమేమో ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు.

1978 జనవరి, ఫిబ్రవరి, మార్చిలలో సాంకేతిక విద్యపై నియమించిన వర్కింగ్ గ్రూపు తన నివేదికను ప్రభుత్వానికి అందచేస్తుందని చెప్పారు.

దేశంలో లభించే సాంకేతిక విద్యా సౌకర్యాలను పరిశీలించి, భవిష్యత్ కార్యక్రమాల్లో వాటిని అభివృద్ధి పరచేందుకు సూచనలు యిచ్చేందుకు వర్కింగ్ గ్రూప్ నియమించబడిందని తెలిపారు.

వర్కింగ్ గ్రూప్ నివేదిక అందిన తర్వాత, అఖిలభారత సాంకేతిక విద్యా మండలి సమావేశం ఏర్పాటు చెయ్యబడుతుందని చందర్ చెప్పారు.

అఖిల భారత జుడిషియల్ సర్వీసు

న్యూఢిల్లీ, నవంబరు 29

అఖిలభారత జుడిషియర్ సర్వీసు ఏర్పాటు సమస్యను జాగరూకతతో పరిశీలించ వలసి వుందని, ఈ సమస్యను ప్రభుత్వం ఆలోచించవలసి వుందని నిన్నరాజ్యసభలో న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ తెలియచేశారు.

శ్రీమతి అంబికాసోనీ తదితర ప్రశ్నలకు సమాధానమిస్తూ ఢిల్లీ జుడిషియర్ సర్వీసులో ప్రమోషను అవకాశాలను లేకుండా చేయటం లేదని సబార్డినేట్ జడ్జీల వేతన స్కేళ్ళను 9 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసిన తర్వాత సెలెక్షను గ్రేడ్ స్కేళ్ళకు ప్రమోట్ చేయటం జరుగుతుందన్నారు.

సబార్డినేట్ జడ్జీలకు వసతి సౌకర్యాలకు సంబంధించి, లభ్యమైనవనరులలో ప్రభుత్వం చేయకలిగిన కృషి అంతా చేస్తున్నదని అన్నారు.

పట్టాలు తప్పిన గూడ్సు రైళ్ళు

మద్రాసు, నవంబరు 29

కాటామంగళ్-హోసూరు స్టేషన్‌ల మధ్య ధర్మపురి-బెంగుళూరు సెక్షన్‌లో గూడ్సు రైలు వ్యాగన్‌లు ఐదు పట్టాలు తప్పాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ప్రమాద కారణం దర్యాప్తు చేయబడుతోంది అని దక్షిణ రైల్వే ప్రకటన తెలిపింది.

తూర్పు రైల్వేలోని కంగూర్ గచ్చి రైల్వేస్టేషన్ సమీపంలో ఒక గూడ్సురైలుకు చెందిన నాలుగు వ్యాగన్‌లు పట్టాలు తప్పాయి. ఫలితంగా సీల్దా-బర్జ్‌బర్జ్ స్టేషన్‌ల మధ్య గూడ్సు రైళ్ళ ప్రయాణం రెండు గంటలపాటు నిలిచిపోయింది. ఎవరూ గాయపడలేదు.

శ్రీ రాజేశ్వరరావు

(1 వ పేజీ తరువాయి)

వారికి ఉపాధి కల్గించటానికి సహాయక చర్యలు ప్రారంభించాలని, గ్రామాలు, పట్టణాలలో ప్రజలు డ్లాక్‌మార్కెట్‌దార్ల వాతబడకుండా వుండేందుకు నియ్యం, నిత్యజీవితావసర వస్తువులను సరఫరా చేసేందుకు చౌకడిపోలను ప్రారంభించాలని కోరారు.

మత్స్యకార్మికులకు యిచ్చిన రుణాలను రద్దు చేసి, వలలు, పడవలు కొనుగోలు చేసుకొనేందుకు గ్రాంట్లు మంజూరు చేయాలని కోరారు.

చేనేత కార్మికులకు, యితర చేతివృత్తిదారులకు ఉదారంగా సహాయం చేయాలని కోరారు. వారు తమ వృత్తులను కొనసాగించుకొనేందుకు రు 200 గ్రాంటు, రుణాలు మంజూరు చేయాలని కోరారు.

చెడిపోయిన ఫ్యాక్టరీలు తిరిగి పనిచేయటానికి వీలుగా ఫ్యాక్టరీ యజమానులకు రుణాలు యివ్వాలని కోరారు.

సరైన డ్రైనేజీ సౌకర్యాలు లేనందుననే పంటలకు పెద్ద నష్టం జరిగింది. పెక్కు సంవత్సరాలుగా డ్రైనేజ్‌సెస్ వసూలు చేస్తున్నా డ్రైనేజిసిస్ పనులు పూర్తిచేయక పోవటం విచారకరం" అని అన్నారు. డ్రైనేజీ పనులను సత్వరమే పూర్తిచేయాలని కోరారు.

కళాశాలలు, యితర పాఠశాలల భవనాలు కూలిపోయినందున, వాటిని పునర్నిర్మించి విద్యా కార్యకలాపాలను పునఃప్రారంభించాలని కోరారు.

రుపాను దాధితులకు పునరావాస సౌకర్యాలు సమర్థవంతంగా అమలు జరిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయటానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, సంస్థలు, అసోసియేషన్లు సమైక్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

అఖిలపక్ష కమిటీని ముందే ఏర్పాటు చేయవలసింది

రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ముందుగా అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలతో కూడిన అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేసి వుండవలసిందని శ్రీ తమ్మారెడ్డి అన్నారు.

ప్రతిపక్ష పార్టీలు కలసిన తర్వాత అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి నిన్న అంగీకరించారన్నారు.

సైన్యం సహాయం

తుపాను సంభవించగానే సహాయ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టటానికి సైన్య సహాయాన్ని కోరివుండ వలసి శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

సైన్యం ముందే వచ్చి వుండివుంటే సహాయక చర్యలు యింకా త్వరగా జరిగి వుండేవన్నాడు.

రాజకీయ సమస్య చేయదలచుకోలేదు

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానం చెపుతూ యీ సమస్యను రాజకీయ సమస్యగా చూర్చదలచుకోలేదని ఆయన స్పష్టం జేశారు.

కట్టుబానిస విధాన నిర్మూలనకు గ్రామీణ పేదల సమీకరణ

రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 29

గ్రామీణ పేదలు తమ హక్కులు సాధించుకునే విధంగా వారినిసంఘటితం చేయవలసిన అవసరం వున్నదని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న నొక్కిచెప్పారు.

తక్కువ వేతనాలు కులతత్వం విదించే ఆంక్షలను వారు త్రోసివేసే రీతిలో గ్రామీణ పేదను సంఘటితచేయాలి.. గ్రామీణ పేదల సంఘాలు కులతత్వ అవరోధులు అధిగమించేటట్లుగా వుండాలి. అప్పుడు మాత్రమే వ్యవసాయ కార్మికులుగా, గ్రామీణ వృత్తికారులు తమ హక్కుల కొరకు ఉమ్మడిగా కృషిచేస్తూ కులవిభేదాలను విస్మరించేటట్లు చూడాలి" అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నాడు.

భారతదేశంలో కట్టుబానిస విధానం పై జరుగుతున్న వర్కుషాపు ముగింపు సమావేశానికి పంపిన సందేశంలో పై విధంగా ఆయన పేర్కొన్నాడు. ఈ సమావేశంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ పాల్గొనలేక పోయినందున సందేశాన్ని వర్కుషాపులో పాల్గొన్నవారికి అందచేయడం జరిగింది.

వర్కుషాపు సిఫార్సు

మూడురోజుల వర్కుషాపు ముగింపు సందర్భంగా ఒక డాక్యుమెంట్‌ను ఆమోదిస్తూ కట్టు బానిస విధానానికి స్వస్తి చెప్పేందుకు జాతీయ కార్యక్రమాన్ని రూపొందించాలని సిఫార్సు చేసింది.

జిల్లా స్థాయిలో కట్టు బానిసలను గుర్తించి వారి విముక్తికి పునరావాసానికి చెందిన ఉద్యమాన్ని ప్రారంభించాలని సూచించింది.

వరికోతలద్వారా వ్యవసాయ కార్మిక సంఘానికి నిధి

అలమూరు, నవంబరు 28

తూర్పుగోదావరిజిల్లా అలమూరు తాలూకా నర్సాపూడి గ్రామ వ్యవసాయ కార్మికులు 20 ఎకరాల వరి కోసి, తద్వారా వచ్చిన రు.100 లను వ్యవసాయ కార్మికసంఘానికి విరాళంగా యిచ్చారు.

ఈ కార్యక్రమానికి శ్రీయుతులు చిట్టూరి కనకయ్య, కంజిబొట్ల శ్రీరాములు నాయకత్వం వహించారు.

తెలంగాణా, పునఃప్రా - వాయలార్ పోరాటాలు! స్వాతంత్ర్య పోరాటంలో భాగం కాదట!

నూతన జనతాపార్టీ ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 29

హైదరాబాదు నిజాము, రజాకార్లపై వ్యతిరేకంగా తెలంగాణాప్రజల తిరుగుబాటును ప్రాపన్యూర్ సంస్థానానికి వ్యతిరేకంగా జరిగిన పున్నప్రా - వాయలార్ పోరాటాన్ని జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా పరిగణించరాదని జనతా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ రెండు పోరాటాలను స్వాతంత్ర్య ఉద్యమాలలో భాగంగా పరిగణించాలని 1973 లో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కోరింది. ఈరెండుపోరాటాలలో పాల్గొన్నవారికి స్వాతంత్ర్య పోరాటయోధుల పెన్షన్ మంజూరీలో జాప్యం ఎందుకు జరుగుతున్నదో తెలపాలని లోక్‌సభ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చంద్రప్పన్ ప్రశ్నించారు. ఈ విషయాన్నిప్రభుత్వం పరిశీలిస్తున్నదని, నిర్ణయాన్ని లోక్‌సభకు తెలియచేయడం జరుగుతుందని 1973 నవంబర్ 14న లోక్‌సభలో అప్పటి ప్రభుత్వం తెలిపింది.

అయితే-రెండు పోరాటాలను స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా పరిగణించరాదని అప్పుడు జనతా పార్టీ ప్రభుత్వం నిర్ణయించింది.

పశ్చిమ బెంగాల్ జనతాలో తీవ్రతరమైన సంక్షోభం

నూతన కార్యవర్గం ఏర్పాటు తీరుకు నిరసనగా మరో ఇద్దరి రాజీనామా

కలకత్తా, నవంబరు 28

పశ్చిమ బెంగాల్ జనతాపార్టీ అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ అశోక్ ముఖర్జీ, సూతనంగా ఏర్పరిచిన కార్యవర్గ సభ్యుడు శ్రీ హాయతే అలీ (పార్లమెంటు సభ్యుడు) నిన్న రాజీనామా చేయడంతో రాష్ట్ర పార్టీలో సంక్షోభం తీవ్రతరమయింది.

రాష్ట్ర జనతా అధ్యక్ష పదవికి ఇప్పటికే రాజీనామాచేసిన శ్రీ పి.సి. సేన్ అధ్యక్షతన జరిగిన జనతా కార్యకర్తల సమావేశంలో వీరిద్దరూ తమ రాజీనామాలను ప్రకటించారు.

దీనితో పునర్వ్యవస్థీకరించిన 46 మంది సభ్యుల కార్యవర్గం నుండి రాజీనామా చేసిన వారి సంఖ్య ఐదుకు చెరిగింది. ఈ ఐదుగురిలో ఉపాధ్యక్షుడు శ్రీ ఫజ్లుర్ రహ్మాన్‌కూడా వున్నారు.

కొత్త కార్యవర్గంలో రాజకీయంగా పనికి మాలిన వాళ్ళే కాక అవాంఛనీయమైన వారు కూడా ఉన్నారని పి. సి. సేన్ ఆ సభలో అన్నారు.

కేంద్ర నాయకత్వాన్ని విమర్శిస్తూ రాష్ట్ర పార్టీని వారు ఎప్పుడు కప్పుడు తమ ఇష్టారాజ్యంగా పత్తిడిచేస్తూ వచ్చారన్నారు. ఈ వ్యవహారాలు చూసి కలతచెంది రెండు నెలల క్రితమే తాను రాజీనామా ఇవ్వగా అప్పుడు బతిమాలి ఏదవిరో కొనసాగించడానికి ఒప్పించారన్నారు.

కొత్త కార్యవర్గం ఏర్పాటు కొంతకాలం క్రితం కేంద్రనుండి ఇద్దరు పరిశీలకులు వచ్చారు. ఐదారు పదవులుమంచి పార్టీ సభ్యులను సంప్రదించిన అనంతరం వారొక జాబితాను సిఫార్సు చేశారు. విచిత్రమేమంటే ఆ జాబితా నిరాకరింప బడింది. ఇప్పుడు పునర్వ్యవస్థీకరించిన కార్యవర్గానికి కొత్తగా పేర్లను మధులిచాయే విజయ్‌సింగ్ నహార్, శ్రీమతి అభామైతీ సూచించారు.

ఇవి చూసు అమోదయోగ్యం కాదు అన్నారు. కేంద్ర పరిశీలకుల సిఫార్సు ఒప్పుకోకపోతే వారిని అసలిక్కడికి పంపక మెందుకు? అని శ్రీ సేన్ ప్రశ్నించారు.

కొత్త కార్యవర్గం ఏర్పాటుకు అనుసరించిన పద్ధతులను శ్రీ సమర్ గుహ తీవ్రంగా ఖండించారు.

కొత్త కార్యవర్గానికి ఆరుగురు ప్రధాన కార్యదర్శులలో ఒకరిగా ఆయన నియమించ బడ్డారు. ఆ పదవికి ఇంకా రాజీనామా చేయనప్పటికీ అయన పి. సి. సేన్ పై భారిని బలపరిచారు.

జాబితాలో ఈరు పేరూ లేనివారు తప్పితే మిగతా సభ్యులెవ్వరూ కొత్త కార్యవర్గంతో సంబంధాలు పెట్టుకోబోరని సమర్ గుహ చెప్పారు. ప్రధానమంత్రి కేంద్ర జనతాపార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి వర్గమిచ్చిన హామీలకు ఇది భిన్నంగా ఉంది. రాష్ట్రశాఖ కార్యకర్తలు శ్రేయోభిలాషులలో ఇది ఆవేదన కలిగించింది. అవసరమయితే భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకునేందుకు రాష్ట్ర మంతటా సదస్సులు నిర్వహిస్తాం అని సమర్‌గుహ హెచ్చరించారు.

తిరిగి కార్యవర్గ పునర్వ్యవస్థీకరణకై ప్రధానమంత్రిని, పార్టీ అధ్యక్షుణ్ణి తానూ, సేన్‌కలిసి ఒప్పించగల మన్నారు.

సిండికేట్ విలువు

ప్రస్తుతం దేశరాజకీయ పరిస్థితిలో ఉన్న సూన్యాన్ని భర్తీచేసేందుకు, కాంగ్రెస్‌లోనూ ప్రజాస్వామ్య కాంగ్రెసు లోనూ ఉన్న గాంధేయవాదులంతా ముందుకు రావాలని రెండురోజులపాటు జరిగిన పశ్చిమ బెంగాల్ సంస్థా కాంగ్రెస్‌మహాసభ నిన్న కలకత్తాలో పిలుపిచ్చింది.

సంస్థా కాంగ్రెసు ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ, ఈనాడు సశిఖ పర్యంతంమునిగి తగాదాలలో చీలిఉన్న జనతాపార్టీలో దానికి తగిన స్థాయి లభించలేదని తెలిపింది. ఏమైనా కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలకు తాము దూరంగా ఉంటామని స్పష్టం చేసింది.

ఈరోగా సిండికేటు పునరుద్ధరణ అవకాశం రేనేలేదని శ్రీ పి. సి. సేన్ ప్రకటించారు. సిండికేట్ పూర్తిగా చచ్చింది అని ఆయన అన్నారు.

సూచిస్తూ ప్రవేశపెట్టిన రెండు ముసాయిదాలను సంఘటన పరిశీలించిందనీ, సరోజ్ ముఖర్జీ ముసాయిదాలో రాజ్యాంగం ప్రవేశికలో కేంద్ర ప్రభుత్వ పేరుతో ఫెడరల్ అనే మాటను చేర్చాలనీ, అయితే రక్షణ, విదేశీ వ్యవహారాలు, విదేశీ వాణిజ్యం, కరెన్సీ, ఆర్థిక సమన్వయం, కమ్యూనికేషన్లు, మిగిలా, యితర అన్ని వ్యవహారాలను రాష్ట్రాలే నిర్వహించేందుకు వీలుగా రాజ్యాంగాన్ని పునర్వ్యవస్థీకరించవలసినిందిగా కోరారు.

"ఫెడరల్ వ్యవస్థద్వారానేభారతదేశంలో నిజమైన ఐక్యత సాధించగలమా"నీ వామపక్ష సంఘటన ముఖ్య అభిప్రాయమనీ, అంతేకాక, రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించేందుకు పార్లమెంటుకు అధికారం వంటి కొన్నినిబంధనలుప్రమాదకరమైనట్టివని సంఘటన అభిప్రాయపడిందనీ ఆయన తెలిపారు.

రాజ్యాంగంలోని 42వసవరణను,మీసాను వెంటనే రద్దు చెయ్యాలనీ, విదేశీ దురాక్రమణ సందర్భంగా మినహా అత్యవసర పరిస్థితి ప్రకటించరాదనీ, అత్యవసర పరిస్థితి పేరుతో అతి తరచుగా అధికారం నిరంకుశోద్యోగి వర్గం చేతుల్లోకి వెళ్ళిందనీ. ప్రంటు అభిప్రాయ పడినట్లు తెలిపారు. రెండు మాసాంకు మించి రాష్ట్రపతి పరిపాలన కొనసాగింపుకు ప్రంటు వ్యతిరేకత తెలిపింది.

రాజ్యాంగం పునర్వ్యవస్థీకరణ, 42వ సవరణ రద్దు ఒకేసారికాని లేదా42వ సవరణ రద్దు తర్వాత కాని చెయ్యాలని చెప్పారు.

హిందీని, హిందీయేతర రాష్ట్రాల ప్రజలపై బలవంతంగా రుద్దరాదనీ, ప్రాంతీయ భాషల అభివృద్ధికి తగినంత అవకాశం యివ్వాలని ప్రంటు అభిప్రాయ పడుతోంది. ఇంగ్లీషు స్థానంలో మరో భాష ఏదైనా అభివృద్ధి చెందేవరకు, ఇంగ్లీషును సంధాన భాషగా కొనసాగించాలి. ఐదవ షెడ్యూలులో క్రమబద్ధంగా అభివృద్ధి చెందిన ప్రాంతీయ భాషలను ఎక్కువగా చేర్చాలని ప్రంటు అభిప్రాయ పడుతున్నట్లు అయన తెలిపారు.

అంధ్ర, మహారాష్ట్ర ఎన్నికలలో నక్సలైట్ల పోటీ

బొంబాయి, నవంబరు 28

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో రానున్న శాసనసభ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) అభ్యర్థులు పోటీ చేస్తారని శ్రీ సత్యనారాయణసింగ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించాడు.

కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఈ రాష్ట్రాలలో జనతాపార్టీ, మార్క్సిస్టుపార్టీ యితర అలాంటి సంస్థలలో ఎన్నికల సర్దుబాట్లు చేసుకుంటామని శ్రీ సింగ్ తెలిపారు.

ఈ పార్టీలు గెలుపొందితే తాము ప్రభుత్వంలో చేరబోమని అన్నాడు. సైద్ధాంతిక, రాజకీయ సమస్యలపై ఈ పార్టీలను - మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీకి చూపిన విభేదాలున్నందువల్ల ఏ పార్టీలలో కలసి ఒకే ఎన్నికల ప్రణాళికపై సంతకం చేయబోమని అన్నాడు.

ప్రధానితో కర్నాటక గవర్నర్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 28

కర్నాటక గవర్నర్ శ్రీ గోవింద నారాయణ్ నేడు ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌ని కలుసుకుని చర్చలు జరిపారు.

ముచ్చటైన అచ్చు పనులకు.....

స్వతంత్ర ఆర్టుప్రింటర్స్, విజయవాడ-4.

ఆంధ్రా బ్యాంకు ప్రారంభిస్తున్నది

అధికంగా సేవచేయటానికి మరియు ఉత్తమంగా సేవ చేయటానికి

ఆంధ్రాబ్యాంకు

తన 585 వ బ్రాంచిని

లబ్బీపేట

మచిలిపట్నం రోడ్డు విజయవాడలో నేడే ప్రారంభిస్తున్నదని తెలియజేయటానికి సంతసిస్తున్నది

సత్వర సహాయ చర్యలకై అఖిలపక్ష కమిటీల ఏర్పాటు

వివిధ పార్టీల సమావేశం డిమాండ్: ముఖ్యమంత్రి అంగీకారం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

విజయవాడ, నవంబరు 28

తుపాను ఉప్పెన బాధితులకు సత్వర సహాయాలు అందజేయడానికి ప్రభుత్వం అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయాలని, వివిధ పార్టీలు, సంస్థల సంయుక్త సమావేశం తీర్మానం చేసిన డిమాండ్‌ను, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అంగీకరించారు.

సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయంలో అఖిలపక్ష సభ ఎన్నుకున్న ప్రతినిధివర్గం వెంటనే ముఖ్యమంత్రిని కలుసుకుని సభ తీర్మానాన్ని తెలిపారు. ముఖ్యమంత్రి తన అంగీకారాన్ని ప్రకటించారు.

కమిటీల ఏర్పాటు విషయమై వివరాలు చర్చించేందుకు హైదరాబాదులో డిసెంబరు 2వ తేదీన అన్ని పార్టీలు, సంస్థల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు. ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రతినిధివర్గంలో శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు (మాజీ ఎం. పీ.), మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ సుందరయ్య, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు, స్వాతంత్ర్య యోధులు శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావు, అడ్వొకేట్ శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ లున్నారు.

అంతకుముందు హనుమంతరాయ గ్రంథాలయంలో వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు హాజరయిన సభకు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

తుపాను ఉప్పెనలకు గురై మరణించిన వారికి జోహార్లర్పిస్తూ సభ మౌనం పాటించింది.

శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ, సహాయ చర్యలు అమలు జరపటంలో ప్రధాన బాధ్యత గల ప్రభుత్వమే అందరు కలిసి తోడ్పడటానికి వీలుగా అఖిలపక్ష కమిటీలు వేసేందుకు కొరవ తీసుకోవాల్సిందని కోరణాలు ఏమైనా ఆలా జరగకపోవడం విచారకరమన్నారు. కేంద్రం సైన్యం, సేవా సంస్థలు ప్రభుత్వ యంత్రాంగం చేసినా చాలదు. రాజకీయ పార్టీలు సేవాసంస్థలు ప్రముఖులతో ఆ యా ప్రాంతాల్లో కమిటీలు చేయాలి. అవసరమైతే సత్వరపనిజరుగుతుంది. ఏదో నిదానంగా చేస్తామంటే ప్రయోజనం లేదు అధికారంలోఉన్న కాంగ్రెసుపార్టీ ప్రత్యేక బాధ్యత వహించి తమ నాయకులపై వత్తిడి తేవాలి. జరిగిన ఆలస్యం జరిగింది. కనీసం ఇప్పుడైనా సహాయ చర్యలు ప్రజలకు అందేట్టు చేయాలి అన్నారాయన.

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ, ప్రభుత్వం కేవలం తన యంత్రాంగం పైనే ఆధారపడి పనిచేయగిల్గితా ననుకుంటే ప్రయోజనం లేదన్నారు. ఇంతవరకు అఖిలపక్ష కమిటీలను వేయకపోవడం క్షంతవ్యం కాదు. జరిగిన నష్టం లీప్రత ఊహాతీతమైంది. 70 లక్షల మందికి సహాయం అందించాలి. 12 వేల మంది వివి తాలూకాలోనే మరణించారు. అఖిలపక్ష సమావేశం వేసి ముఖ్యమంత్రికి రాయబారం పంపాల్సిన దుర్గతి తల్గడం విచారకరం. కార్యక్రమాల అమలుకు వత్తిడి చేయడానికి, సమన్వయం చేయడానికి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక యంత్రాంగంగా అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన ఉద్ఘాటించారు.

కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు ప్రసంగిస్తూ రైతులకు అపారమైన నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటే సహాయ చర్యలు చేయలే దన్నారు.

స్వాతంత్ర్యయోధులు శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావు ప్రసంగిస్తూ ఒకరి నొకరు అపహాస్యం చేసుకోకుండా నిందించుకోవడం మాని సమైక్యంగా సహాయ చర్యల విషయం మాలాని కోరారు. రాయలసీమ కరువులో ఎలా పనిచేశారో అలా చేయాలని ఉద్ఘాటించారు.

స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ ఉప్పులూరి మల్లికార్జునరావు, రాష్ట్ర ఒలంపిక్ వర్గాల కాంగ్రెస్ నాయకులు (?) చదలవాడ నరసింహారావు ప్రసంగిస్తూ సహాయక చర్యలు జరుగుతూనే వున్నాయని అయితే యింకా చేయాల్సి ఉందని అన్నారు

అఖిలపక్ష కమిటీ ఏర్పాటుచేసే విషయమై జరిగే నెట్ సభకు హోమ్ కావాల్సిందిగా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఇచ్చినలేఖనుసారమే తాము పాల్గొంటున్నామన్నారు.

సహాయక చర్యల అమలుకు కమిటీల ఏర్పాటును తాము మాత్రప్రాముఖ్యం లేదని ప్రస్తావించినట్లు చెప్పారు

సభ ముగియబోతుండగా జనతాపార్టీ తరఫున శ్రీ వంకర పుల్లయ్యనారాయణ వచ్చి జనతా అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ పర్యటన పల్లా తమ నాయకులు రాకపోయారని సభ అభిప్రాయాలు తెలుపాలని తనను పంపారని తెలియజేశారు

సభలో ఇంకా హిందూమహాసభ కార్యదర్శి శ్రీ రాఘవాచారి, అడ్వొకేట్ మల్లికార్జునులు ప్రసంగించారు. ఇన్సుక్ నాయకులు శ్రీ అకం సాహెబ్, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పల్లనర్సయ్యలు శ్రీ దాసరి భాగయ్యనాయుడు ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

రాష్ట్ర మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ హెచ్.నరసింహారావు స్వాగతం చెప్పారు. ఆయన ప్రదేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. రాజకీయ పార్టీలతో సాంఘిక సంస్థలతో వివిధ స్థాయిల కమిటీలు వేయాలని ఈ విషయమై ముఖ్యమంత్రిని కలిసేందుకు 7 గురు సభ్యులతో రాయబార వర్గాన్ని నియమించాలని నిర్ణయిస్తూ తీర్మానించారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు కాట్రగడ్డ శ్రీనివాసరావు, సుందరయ్య, తమ్మారెడ్డి, దమ్మాలపాటి రామారావు, కాట్రగడ్డ మధుసూదనరావు, గొట్టిపాటి మురళీమోహన్‌లతో బాటు జనతాపార్టీ తరఫున ఒకరిని కూడా నియమించాలని సభ నిర్ణయించింది. ముఖ్యమంత్రితో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించేందుకు డిసెంబరు 1న సాయంత్రం మళ్ళీ హనుమంతరాయ గ్రంథాలయంలో సమావేశం జరపాలని నిర్ణయించారు.

"కేంద్రంచే గట్టి చర్య" చంద్రశేఖర్ ప్రకటన

విజయవాడ, నవంబరు 28

తుపాను బాధితులకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కేంద్రం గట్టిచర్య తీసుకోగలదని జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ ప్రకటించారు.

"పెరిగిన విపత్తును తక్కువచేసి చూపించటానికి రాష్ట్రప్రభుత్వం, అధికారులు ప్రయత్నించటం దురదృష్టకరమని ఆయన అన్నారు. సహాయకశిబిరాలను యింతవరకు తొలగించలేదని, యిది అమానుషమని అన్నారు.

సహాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరుపట్ల తీవ్ర అసంతృప్తిని ప్రకటించారు. అధికారులు పనిచేయటాన్ని తాము ఎక్కడా చూడలేదన్నారు. ఇంత విపత్తు జరిగిన తర్వాత మంత్రివర్గ సమావేశం జరగక పోవటం ప్రజాస్వామ్యమా అని ఆయన ప్రశ్నించారు. అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేయకపోవటాన్ని ఆయన విమర్శించారు.

తుపాను బాధితుల సహాయార్థం జనతాపార్టీ యింతవరకు ఏం చేసిందని ప్రశ్నించగా పరిస్థితిని అంచనా వేసిందని, సహాయ కార్యక్రమాలను ప్రారంభించనున్నదనీ తెలిపారు. జనతాపార్టీ వద్ద తగిన వనరులు లేవని, యంత్రాంగం లేదని తెలిపారు.

గుంటూరు రామిరెడ్డి తోటలో పేదల దయనీయ పరిస్థితులను చూస్తున్న శ్రీ రాజేశ్వరరావు,

విజయవాడ ఫిర్కాలో పెద్దఎత్తున పూరిళ్లు, పంటలు ధ్వంసం

పటమటలో 10 మంది, నున్నలో ఒకరు మృతి

కంకిపాడు, నవంబరు 28

తుపాను బీభత్సంవల్ల కంకిపాడు బ్లాకు విజయవాడ ఫిర్కా గ్రామాలలోని పూరిళ్ళన్నీ నేలమట్ట మయ్యాయి. వేలాది ఎకరాలలో పంటలు, తోటలు ధ్వంస మయ్యాయి. పెద్ద యెత్తున పశు నష్టం సంభవించింది.

పటమటలో 10 మంది, నున్నలో ఒకరు మృతి చెందారు. కొళ్ళపొరం షెడ్డులు కుప్పకూలి పోయాయి.

పటమట, యనమలకుదురు, గొల్లపూడి, రాయనపాడు, భవానీపురం, నున్న, నైనవరం, కొత్తూరు, తాడేపల్లి, జక్కంపూడి, షహబాద, పైడూరుపాడు తదితర గ్రామాల్లో పెద్ద యెత్తున పేదల పూరిళ్ళు నేలమట్ట మయ్యాయి.

వేలాది ఎకరాలలో పొగాకు, మిర్చి, కొత్తిమీర, వ్రత్తి, వరి పైరులు సర్వనాశన మయ్యాయి. వేలాది ఎకరాలలో మామిడి రోటలు ధ్వంస మయ్యాయి. ఒక్క నున్న గ్రామంలోనే 16 వందల ఎకరాలలో మామిడి చెట్లు ధ్వంస మయ్యాయి. పటమటలో పది మంది, నున్నలో ఒకరు చనిపోయారు. మొత్తం విజయవాడ ఫిర్కాలో 150 వరకు గేదెలు, ఆవులు చనిపోయాయి. నున్న గ్రామంలో సుమారు 2 వందల గొర్రెలు, మేకలు చనిపోయాయి. పటమటలో 2500 ఇళ్ళు, గొల్లపూడిలో 5 వందలు, రాయనపాడులో 4 వందలు, నున్నలో 1360ఇళ్ళు ఇంకా యితర గ్రామాలలో కూడా ఇళ్ళు పెద్ద ఎత్తున కూలిపోయాయి.

దివిసీమ గ్రామాలకు సహాయ శిబిరాల తరలింపు

ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 28

అవనిగడ్డ, నాగాయలంక, కోడూరులలోని సహాయ శిబిరాలను ఎత్తివేసి దివి సీమలోని ప్రతి రెవిన్యూగ్రామంలో సహాయకేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు

తుపాను, ఉప్పెనలకు గురయిన దివిసీమను పర్యటించి వచ్చిన అనంతరం శ్రీ వెంగళరావు పత్రికా విలేకరులతో గోష్ఠిలో ప్రసంగించారు.

దివి సీమలో జరుగుతున్న సహాయ కార్యక్రమాలను ఆయన వివరించారు. సహాయ కార్యక్రమాలు సంతృప్తికరంగా జరుగుతున్నాయని ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సహాయ కార్యక్రమాలు అమలు ఏరకమైన స్థితిలో పరిశీలించేందుకు తాము హెలికాప్టర్‌లో వెళ్ళి సముద్రతీర ప్రాంతాలలోని కొన్ని గ్రామాలలో దిగామన్నారు. సంగపేర్యం, దిబుగుంటం, ఉప్పకొలి, కోనశివారు గ్రామమయిన పాపేడు, పాలకాయతిప్పు, పల్లెకుప్పంరుపాలెం, దిండిమెరక, పెద్దనాథపల్లె గ్రామాల్లో హెలికాప్టర్ ద్వారా దిగామన్నారు. ఆ గ్రామాలలో కొంతమంది ప్రజలున్నారు. తాము అక్కడే వుండాలని కోరుతుంటున్నామని తెలిపారన్నారు.

అవనిగడ్డ, నాగాయలంక, కోడూరులలో శిబిరాల నిర్మాణం వల్ల తమకు ప్రయోజనం లేదని, అసలు సహాయం అందటంలేదని, అందినవారికే అందుతున్నదని ప్రజలు తమకు ఫిర్యాదు చేశారన్నారు. శిబిరాలు ఒకేచోట వుంటే బాగుండేదని వారికి చెల్లించే ఎస్ క్రేషియా కూడా సమయానికి అందదన్న భయం వ్యక్తం చేశారన్నారు. పెద్ద కేంద్రాలవద్ద జరుగుతున్నది తమకు తెలియచెప్పించడన్నారు. వీటి వల్ల ఉప్పెనకు గురైన ప్రతి రెవిన్యూ గ్రామంలో శిబిరాలను ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తిరిగి గ్రామాలకు వెళ్ళాలని ప్రజలు అనుకుంటున్నారని, యిప్పటికే ఐదు గ్రామాల ప్రజలు తిరిగి వెనక్కు వెళ్ళారని అన్నారు. మిగిలిన కొద్ది మంది దక్కించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. గ్రామాలకు తిరిగి వెళ్ళేవారికి రు. 150 నగదు, యిండి నిర్మాణానికి వెదురుగడలు, వారంరోజులకు సరిపోను నిత్యం యివ్వనున్నట్లు తెలిపారు.

చనిపోయిన కుటుంబంలో ఎంతమంది చనిపోతే అన్ని వేలరూపాయలు చెల్లించవలసిందిగా అధికారులను ఆదేశించామన్నారు. ప్రైవేటు సంస్థలు విరాళాలను తీసుకు వస్తున్నాయని, అన్ని గ్రామాలకు అందేలాగ సమన్వయం చేయవలసిందిగా తాను కోరానన్నారు.

మృత దేహాల తొలగింపు

ఇంతవరకు 4,590 మృత దేహాలను పోలీసులు, 500 మృత దేహాలను స్వచ్ఛంద సంస్థలు తొలగించినట్లు ఆయన ప్రకటించారు. రోడ్లను రాకపోకలకు సిద్ధం చేశామన్నారు. నాగాయలంక, ఏటిమొగ రోడ్డును సరిచేయటం నేటి నుండి ప్రారంభిస్తున్నామన్నారు.

పశువుల కళేబరాల తొలగింపుపై ప్రస్తుతం అధికారులు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారని అన్నారు. మృత దేహాల తొలగింపులో పోలీసులు నిర్వహిస్తున్న పాత్రను ఆయన అభినందించారు.

సైన్యం సహాయం

సహాయ కార్యక్రమాలలో సైన్యాన్ని వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యం, మెకానికల్ విభాగాలకు చెందిన సైన్యం వున్న దన్నారు.

"సైన్యాన్ని వారు (కేంద్రం) పంపిస్తానని అన్నప్పుడు వారుకోవటానికి ఇబ్బంది లేదు" అని ఆయన అన్నారు.

కేంద్రంచే ఆంధ్రకు 30 లక్షల మీటర్ల వస్త్రాలు

న్యూఢిల్లీ, నవంబరు 28

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బాధితులకు కేంద్రం 30 లక్షల మీటర్ల వస్త్రాలను వెంటనే పంపుతుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఝార్జి ఫెర్నాండెజ్ హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు తెలిపారు. ఈ వస్త్రాలు భారత వాణిజ్యమండలి, పరిశ్రమ ద్వారా ఇతర ప్రయివేటు సంస్థల ద్వారా పంపకం జరుగుతుందన్నారు.

తుఫాన్ వెబ్రుతున్న 25 వేల చేనేత కార్మికులకు పునరావాసం కల్పించేందుకు సరిపోను నియ్యం యివ్వనున్నట్లు తెలిపారు.

మృత దేహాల తొలగింపు

ఇంతవరకు 4,590 మృత దేహాలను పోలీసులు, 500 మృత దేహాలను స్వచ్ఛంద సంస్థలు తొలగించినట్లు ఆయన ప్రకటించారు. రోడ్లను రాకపోకలకు సిద్ధం చేశామన్నారు. నాగాయలంక, ఏటిమొగ రోడ్డును సరిచేయటం నేటి నుండి ప్రారంభిస్తున్నామన్నారు.

పశువుల కళేబరాల తొలగింపుపై ప్రస్తుతం అధికారులు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారని అన్నారు. మృత దేహాల తొలగింపులో పోలీసులు నిర్వహిస్తున్న పాత్రను ఆయన అభినందించారు.

సైన్యం సహాయం

సహాయ కార్యక్రమాలలో సైన్యాన్ని వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యం, మెకానికల్ విభాగాలకు చెందిన సైన్యం వున్న దన్నారు.

"సైన్యాన్ని వారు (కేంద్రం) పంపిస్తానని అన్నప్పుడు వారుకోవటానికి ఇబ్బంది లేదు" అని ఆయన అన్నారు.

కేంద్రంచే ఆంధ్రకు 30 లక్షల మీటర్ల వస్త్రాలు

న్యూఢిల్లీ, నవంబరు 28

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బాధితులకు కేంద్రం 30 లక్షల మీటర్ల వస్త్రాలను వెంటనే పంపుతుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఝార్జి ఫెర్నాండెజ్ హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు తెలిపారు. ఈ వస్త్రాలు భారత వాణిజ్యమండలి, పరిశ్రమ ద్వారా, ఇతర ప్రయివేటు సంస్థల ద్వారా పంపకం జరుగుతుందన్నారు.

తుఫాన్ వెబ్రుతున్న 25 వేల చేనేత కార్మికులకు పునరావాసం కల్పించేందుకు

అంటువ్యాధుల వల్ల ఎవరూమరణించలేదు

వైద్య ఆరోగ్యశాఖ ప్రకటన

విజయవాడ, నవంబరు 28

కోస్తా జిల్లాలలో తుపాను ఉప్పెనకు గురైన ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలి యింతవరకూ ఎవరూ మరణించలేదని, తుపాను అనంతరం వైద్య ఆరోగ్య శాఖ సికాలంలో తగిన చర్యలు తీసుకొంటున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య సర్వీసుల అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎం. సి. అప్పారావు నేడొక ప్రకటనలో తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అనేక పత్రికలలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని ఆయన అన్నారు.

ఉప్పెనకు గురైన గ్రామా లన్నింటిలోకి వెళ్ళి కలరా వ్యాధి నిరోధానికి యింజక్షన్లు చేశారని, గాయాలకు చికిత్స చేస్తున్నారని, అనేక గ్రామాలలోకి ముందు ప్రవేశించింది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందేనని ఆయన తెలిపారు. గ్రామాలలో కలరా వ్యాధి నిరోధక ఇంజక్షన్లు చేయలేదనడం వాస్తవం కాదని ఆయన అన్నారు.

మందులు, కలరా వాక్సిన్‌కు ఎప్పుడూ కొరత లేదని ఆయన తెలిపారు. ఈ ఇంజక్షన్లు చేయడం పూర్తయిన తర్వాత ఏడు గ్రామాలలో తాత్కాలిక క్లినిక్‌లు ప్రారంభించాలని, ఈ క్లినిక్‌లలో 24గంటలూ అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. నాగాయలంక, భావదేవరపల్లి, మందపాకల, కోడూరు, పెదపాలెం, చల్లపల్లి, అవనిగడ్డలలో ఈ క్లినిక్కులు నెలకొల్పబడ్డాయి. మలేరియా కేసులను త్వరగా కనుగొనడం సరైన చికిత్స చేయడం జరుగుతుందన్నారు.

రాజకీయం సమస్యగా తుపాను బీభత్సం

జనతా నాయకులపై శ్రీ కరణ్ సింగ్ విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 28

ఆంధ్ర కోస్తాలో యిటీవల తుపాను బీభత్సంలో సర్వస్వం కోల్పోయిన ప్రజల కడగండ్లను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని కొందరు జనతాపార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని యిటీవల ఆంధ్ర జిల్లాలలో తుఫానుకుగురైన ప్రాంతాలలో పర్యటించి వచ్చిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రతినిధి వర్గం ఆరోపించింది.

ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ కరణ్ సింగ్ యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నించడం సరైంది కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు. తుఫానుకు గురైన ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ఈ ప్రతినిధి వర్గంలో యింకా శ్రీ క్యామ్‌లార్ యాదవ్, ఎస్. జి. రంగా శ్రీకొమ్మారెడ్డి సూర్యనారాయణలు వున్నారు.

ప్రస్తుత సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఆయన సహచరులు తుఫానుకు గురైనప్రాంతాలలోనే వుండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికీ సహాయక కార్యక్రమాలను మరింత ఉధృతం చేయడానికి యింకా కృషి చేయాల్సివుందని శ్రీ కరణ్‌సింగ్ చెప్పారు.

పండల రోట్ల రూపాయల పంట నష్టమయిందని చెప్పారు.

ప్రమాదంలో ఒకరు మృతి

కందుకూరు, నవంబరు 28

ప్రకాశం జిల్లా కందుకూరులో నేటి వుదయం 10.30 గంటలకు కొండపనుండి మాదపరంపెళ్ళే ఎ. పి. సి. 3064 బస్సుకు జరిగిన ప్రమాదంలో పెదమోపాడు గ్రామానికి చెందిన శ్రీ ఎస్. కోటయ్య దుమాకుడు శ్రీ ఎస్. రామయ్య మృతిచెందారు. (వి. వి.)

కేంద్రం రు. 17 కోట్లు సహాయం అందజేస్తోంది.

ప్రకటనగా కో- ఆపరేటివ్ రంగంలోకి వచ్చేందుకు నిర్వహణ పెట్టుబడి క్రింద రు. 2 కోట్లు కేంద్రం సహాయం చేస్తుందన్నారు. మొదటి 48 వేల చేనేత పనివారు ఈ పథకం క్రింద్రికి వస్తారని చెప్పారు.

[illegible] అప్పు పనేత కోఆపరేటివ్ [illegible] 50 లక్షల మీటర్ల వస్త్రాలు [illegible] పంపిణీ చేస్తారు.

సహాయక చర్యలకు సైనిక, వైమానిక దళాల సాయం

అధికార ప్రకటన

హైద్రాబాద్, నవంబర్ 28

ఆంధ్రప్రదేశ్‌లోని తుఫానుబాధిత ప్రాంతాలలో సహాయక యితర కార్యక్రమాలలో సైనిక, వైమానిక దళాలు సహాయాన్ని పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగిందని నేటి సాయంత్రం యిక్కడ విడుదల చేసిన అధికార ప్రకటనలో వుంది.

ఆహార పొట్లాలు జారవిడిచేందుకు, తుఫానుబాధిత ప్రాంతాలలో సమాచార సేకరణకు వైమానిక దళం ఒక డకోటా విమానాన్ని, మూడు హెలికాప్టర్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో వుంచింది. ఇంతవరకు చొరడానికి వీలులేని ప్రాంతాలతో సంబంధాలు పెట్టుకునేందుకు సైన్యం వైర్లెస్ నెట్‌లను అందజేసింది. సహాయక కార్యక్రమాల నిర్వహణకు వాహనాలను కూడా సైన్యం అందజేసింది. చిన్న నీటిటాంకర్లను, వాన్వాస్ కంటేనర్లను కూడా సైన్యం అందజేసింది. హెలికాప్టర్ల ద్వారా నీరు సప్లయికి 250 ఇత్రి క్యాన్లను కూడా సైన్యం అందజేసింది.

దివి తాలూకాలో నీటి సప్లయికి 22 పెద్ద 15 చిన్న నీటి టాంకర్లను సప్లయి చేసింది.

తుఫాను ప్రాంతంలో శవాల తొలగింపును, హైద్రాబాద్, విజయవాడ మున్సిపల్ సిబ్బందితో పాటు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు బెటాలియన్ తొలగిస్తున్నది.

తుఫాను బాధితులకు ప్రభుత్వరంగ సంస్థల విరాళాలు

న్యూఢిల్లీ, నవంబరు 28

ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు యితర ప్రాంతాలలో తుఫాను బాధితులకు పరిశ్రమల మంత్రిత్వశాఖక్రిందఉన్న 13ప్రభుత్వరంగ సంస్థలు రు. 25 లక్షల మేరకు విరాళంగా యివ్వాలని నిర్ణయించాయి.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఝార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ ఈ విషయం ప్రకటించారు.

తుఫాను బాధితుల సహాయనిధికి ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వాల్సిందిగా మంత్రిత్వశాఖలోని సిబ్బందిని కూడా శ్రీ ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు.

విరాళాలిచ్చినసంస్థలలో భారతహెవీఎలక్ట్రికల్స్ రు. 10 లక్షలు, హెచ్. యం. టి. రు. 3.5 లక్షలు, ఇ. సి. ఐ. రు. 2 లక్షలు వున్నాయి.

రాజస్థాన్ ముఖ్యమంత్రి ఎన్నిక

జైపూర్, నవంబరు 28

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భైరాన్‌సింగ్ షెకావత్‌ను నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికల్లో ఐదుగురు ప్రత్యర్థులను ఓడించి గెలిచారు.

పోలైన 54,724ఓట్లలో శ్రీ షెకావత్‌కు 40,905 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 7960 వచ్చాయి. 1760 ఓట్లు చెల్లుబడికాలేదు. మిగతా ఓట్లు నలుగురు ఇండిపెండెంట్లు పంచుకున్నారు.

రాజస్థాన్ శాసనసభకు పోలైన నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ బాలకిషన్‌ధాన్వీ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పన్నమ్‌చంద్‌పై దాదాపు 887 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

1977-78 వ సంవత్సరంలో 13 వేల రైల్వే వ్యాగన్ల (నాలుగు చక్రాలవి) ఉత్పత్తి జరగవచ్చునని అంచనా వేసినట్లు నేడు రాజ్యసభలో రైల్వేశాఖ మంత్రి శ్రీమధు దండావతే తెలిపారు.

మంగళగిరిలో తుఫాన్ బాధితులచే నాలుగు గంటల ట్రాఫిక్ బంద్

సహాయచర్యల్లో అధికార్ల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా

(విశాలాంధ్ర విలేకరి)

మంగళగిరి, నవంబరు 28

తుఫాను బీభత్సం సంభవించి తొమ్మిదిరోజులు గడిచినా, బాధితులకు పునరావాసం కల్పించే చర్యలు చేపట్టడంలో అధికార్లు చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, మంగళగిరిలో నేడు నాలుగుగంటలపాటు ట్రాఫిక్‌బంద్ జరిగింది. బంద్ అన్నిరాజకీయ పార్టీలకిరిసి బంద్‌గా నిర్వహించాయి. రెండు బిరోలు చొప్పున బియ్యం రెండుసార్లు చొప్పున పంపిణీచేసి ఆపివేశారు. ఇండ్లు పడిపోయిన వారికి పునరావాసం కొరకు ప్రభుత్వం యిచ్చే ధనసహాయం పట్టణంలోని ఒకటి, రెండు వార్డులలోను, కొన్ని పరిసరగ్రామాల్లో కొంతవరకు పంపిణీచేసి ఆపివేశారు. పైగా బియ్యంకు నిరసనగా తుఫానుబాధితులు ఆదనపు ఆర్. డి. ఓ. తహశీల్దారు కార్యాలయంపట్ల పికెటింగ్ జరిపారు. వెంటనే డబ్బు పంపిణీకి బియ్యం పంపిణీకి కూడా అధికార్లు ఎటువంటి హామీ యివ్వలేదు.

ఈ పరిస్థితుల్లో తుఫాన్‌కు గురైన వారంతా ఈ 28వ తేదీ ఉదయం తాలూకా కార్యాలయం వద్దకు రావలసిందిగా కమ్యూనిస్టు పార్టీ, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన మైక్‌లో ప్రచారం చేశారు. దీనికి ప్రతిగా అధికార్లు నేటి తెల్లవారు ఝామున మైక్‌లో ప్రచారంచేస్తూ, ఉదయం 9 గంటల నుండి డబ్బు పంచుతామని ప్రజలంతా ఇండ్ల వద్దనే వుండాలని, కలెక్టర్ పుత్తడ్వు చేశారని చెప్పారు.

అయితే ఉదయం 11 గంటలవరకు డబ్బు పంచుతామన్న అధికార్లు వాగ్దానం వచ్చే సూచనలు కనిపించలేదు. కదుపుమండిన ప్రజలు దాదాపు నాలుగు వేలమంది తాలూకా తహశీల్దారు కార్యాలయం వద్దకు చేరారు. అప్పటికీ అధికార్లలో చలనం కనిపించకపోయేసరికి 11-30 గంటల నుండి ట్రంగ్‌రోడ్డుమీద కూర్చుని దాదాపు 4 గంటలపాటు ట్రాఫిక్ బంద్ చేశారు. వేలకొలది లారీలు, బస్సులు, చిన్నకారులు మైళ్ళ పొడవునా ఆగిపోయాయి.

గుంటూరునుండి కలెక్టర్ తరఫున కమర్షియల్ టాక్సు అసిస్టెంట్ కమిషనర్, డి. ఆర్. ఓ. శ్రీ సి. వెంకటేశ్వరరావులు వచ్చి తుఫాన్ బాధితులకు రేపటినుండి డబ్బు పంచుతామని బియ్యంపంపిణీ విషయం కలెక్టర్‌తో చర్చించి తెలుపుతామని రైతులు, చేతి వృత్తుల వారి సమస్యలు సానుభూతితో పరిశీలించి పరిష్కరిస్తామని హామీ యిచ్చారు.

సమావేశంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, పట్టణ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కంపె కామయ్య, పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కోట శ్రీరామమూర్తి పాల్గొన్నారు. అనంతరం అధికార్ల వద్దకు కమ్యూనిస్టు, మార్క్సిస్టు, కాంగ్రెసు, జనతాపార్టీ ప్రతినిధులు వెళ్ళి మాట్లాడారు.

లారీ ఛార్జీ వార్త ఖండన

బంద్ సందర్భంగా పెద్దఎత్తున లారీఛార్జీ జరిగినట్లు ఆకాశవాణి ప్రాంతీయ వార్తల్లో వచ్చింది. బంద్ ప్రశాంతంగా జరిగినప్పటికి ప్రజలను భయభ్రాంతులనుచేసి, వర్కుదారులు పట్టించే విధంగా రేడియో అందచేసిన తప్పుడు వార్తను మంగళగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య ఖండించారు.

అఖిలపక్ష కమిటీ

19వ తేదీన వచ్చిన తీవ్ర తుఫాను వలన బాధలకు గురయిన వారికి సహాయక కార్యక్రమాలు నిర్వహించడానికి మంగళగిరి పట్టణంలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, కాంగ్రెస్, జనతాపార్టీలకు చెందిన 13మంది సభ్యులతో ఐక్య కమిటీ ఏర్పడింది.

మంగళగిరి తాలూకా సహాయక కమిటీ అన్ని పార్టీలకు చెందిన 16 మందితో ఏర్పడింది.

అప్రతిష్టాకరమైన ఫరక్కా ఒప్పందం: రాజ్యసభలో శ్రీకళ్యాణ

పారిశ్రామిక సంబంధాలబిల్లు ప్రతిపాదనలో విపరీత జాప్యం

సి. ఐ. టి. యు. సి. కార్యవర్గం ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 28

పారిశ్రామిక సంబంధాల బిల్లును ప్రవేశపెట్టడంలో జాప్యం జరుగుతున్నందుకు సి. ఐ. టి. యు. సి. కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది.

ఉత్తరప్రదేశ్‌లో యిటీవల జరిగిన మత ఘర్షణలు, వేతనాలపై భూతలింగం అధ్యక్షతన బ్యూరో కార్యకలాపాలతోసహా వివిధ సమస్యలపై సి. పి. ఐ. యస్. ఎ. డాంగే అధ్యక్షతన నవంబరు 22 న జరిగిన కార్యవర్గ సమావేశం అనేక తీర్మానాలను ఆమోదించింది.

జనతాపార్టీ ప్రభుత్వ ఆర్థిక విధానంతో సర్వత్రతిరస్కారం, చిన్న పరిశ్రమలను ప్రోత్సాహిస్తామని మోసపూరితమయిన మాటలతో కూడిన ప్రకటనలు చేస్తూనే, గుత్తపెట్టుబడి గుత్తలకు ఆహారమయిన రాయితీలు ఇచ్చినదని సమావేశం విమర్శించింది. గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి రంగంలో ప్రవేశించేందుకు ప్రోత్సాహం యిస్తామనే పేరుతో జనతాప్రభుత్వం ద్వారా బాజాగా తీసుకున్న చర్యలు గుత్తపెట్టుబడిదారీసంస్థలకు సిద్ధమయ్యేందుకు సహాయపడేందుకు ఉద్దేశించబడినవే తప్ప, గ్రామీణ పేదల సమస్యలను అది ఎంత మాత్రం కూడా స్పృశించజాలవు.

వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలపై ఆ పత్రంలో ఎంతగట్టిగానొక్కి చెప్పినప్పటికీ పారిశ్రామిక, వ్యవసాయరంగాల్లో అభివృద్ధి నిరోధక, స్వార్థపర శక్తులకు పెద్ద పెత్తున చేసే సహాయాన్ని కప్పిపుచ్చుకోడానికి ఉద్దేశించబడిన వాగాడంబరం మాత్రమే. సమూలమైన భూసంస్కరణలు, వ్యవసాయంలో అత్తి సంబంధాల్లో సమూలమయిన మార్పులు జరపకుండా, వ్యవసాయాభివృద్ధిని గురించి ఎంత వాగాడంబరం ప్రదర్శించినా, గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వాములకు, ధనికరైతులకు అధికాధికంగా వ్యవసాయ వనరులను అప్పగించేందుకు చేసే ప్రయత్నం మాత్రమే అవుతుంది. "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి", వ్యవసాయంలో 40 శాతము పెట్టుబడులు బడా భూస్వాములకు, గ్రామీణ ధనికులకు సహాయపడేయటం ఉద్దేశించబడినవే తప్ప, గ్రామీణ పేదల సమస్యలను అది ఎంత మాత్రం కూడా స్పృశించజాలవు.

తుపాను ప్రాంతాలలో పనులు ప్రారంభించడానికి రు. 7.25 కోట్లు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 29

తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో నీటిపారుదల, రోడ్లు, భవనాల మరమ్మత్తు సహాయక పనులను చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 7.25 కోట్లు మంజూరు చేసిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పంచాయితీలు, రోడ్లు, భవనాలు, చిన్న-పెద్ద నీటి పారుదల పనులు, మున్సిపల్ రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

తుపాను బాధిత ప్రాంతాలలో సహాయక చర్యల పర్యవేక్షణను స్పెషల్ ఆఫీసరుగా శ్రీ టి. కె. రావును రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని శ్రీ వెంగళరావు తెలియజేశారు.

విద్యామంత్రి శ్రీ ఎం వి. కృష్ణారావు దివి, బందరు తాలూకాలలోపర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని ముఖ్యమంత్రి ప్రకటించారు.

చేనేత కార్మికులు ఊళ్లు తుపానువల్ల ఏర్పడిన నష్టాలను లెక్కించడానికి కేంద్ర ప్రభుత్వం సహాయాన్ని అర్థించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కొత్తతీరంలో తన నుండి కళింగపురం వరకు రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు.

గుడివాడ, కైకలూరు తాలూకాలకు శిస్తు మాఫీ

తుపానువల్ల తీవ్రనష్టాలు సంభవించిన ప్రాంతాలలో పన్నుల మదింపును నిలిపివేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

సహకార బ్యాంకులు చెల్లించాల్సిన స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చు చేయాలనికూడా ప్రభుత్వం భావించిందని ముఖ్యమంత్రి తెలియచేశారు.

కృష్ణాజిల్లాలో భూమి రెవిషన్‌ను క్రైక లాపు, గుడివాడ తాలూకాలకుకూడా పొడిగించేస్తూ ప్రభుత్వంనిర్ణయించింది.గతంలో దివి, బందరు తాలూకాలకే మినహాయింపునిచ్చారట్లు ప్రకటించబడింది.

తుపాను బాధితుల సహాయ వస్తువులు రైల్వేలో ఉచితరవాణా

న్యూఢిల్లీ, నవంబరు 23

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో ఓడలు, పడవలు గుడిసెలు వారికి సహాయంగా పునరితంగా పంపిణీ చేసేందుకు పంపే అన్ని రకాల వస్తువులను రైల్వేల ద్వారా పునరితంగా రవాణా చెయ్యడానికి రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

తీవ్ర నష్టానికి గురయిన ప్రజలకు సహాయం చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా పరిగణించి ఈ నిర్ణయం తీసుకున్నది.

పొగాకు, గూడ్సు రైళ్ళలో పునరితరాకేజీలు ఏర్పాటు చెయ్యవలసిందిగా రైల్వే బోర్డులకు ఆదేశాలు జారీ చెయ్యబడ్డాయి.

దేశంలోని ఏ స్టేషన్ నుండైనా సహాయ వస్తువులు రైల్వేలో పునరితంగా బుక్ చెయ్యవచ్చు. అయితే అవి ఆంధ్ర, తమిళనాడు, కేరళలోని తుపానుకు గురయిన ప్రాంతాల్లో జిల్లా మేజిస్ట్రేట్ పేరున పంపాలి. ఈ సౌకర్యం జనవరి 31 వరకు అమలులో వుంటుంది.

ముఖ్యమంత్రికి పట్టణ కమ్యూనిస్టు సమితి మెమొరాండం

విజయవాడ, నవంబరు 28

పూరిపాకలు యజమానులకేగాక పాకలలో అద్దెకు నివసించేవారికికూడ సహాయం చేయాలని పట్టణ కమ్యూనిస్టు సమితి ఒక మెమొరాండంలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, సహాయ కార్యదర్శి శ్రీ లంకా గోవిందరాజులు, గుంటి వెంకయ్య, శ్రీ మాలెంపాటి భాస్కరరావు, శ్రీ పోలుకొండ బ్రహ్మయ్య, శ్రీ కె. సుబ్బరాజులు ముఖ్యమంత్రిని నేడిక్కడ కలుసుకొని ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

ప్రభుత్వం చొరవ తీసుకొని అధికార, అనధికారులతో కూడిన తుపాను బాధితుల సహాయం కొరకు అఖిలపక్షకమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది సహాయాన్నిఅందజేయడంలో అవకతవకలుజరుగుతున్నాయని ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రజలకు సహాయాన్నిఅందించడంలో సహకరించాలని, లోటుపాట్లు జరిగితే తమ దృష్టికి తేవాలని ముఖ్యమంత్రి ప్రతినిధివర్గానికి విజ్ఞప్తి చేశారు.

పడిపోయిన పూరిళ్ళు నిర్మించుకోనటానికి వెనుదీయడాలు సహాయం చేయనున్నట్లు ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

అన్వర్‌సాదత్ ఆహ్వానానికి అరబ్ దేశాల తిరస్కృతి

కైరో, నవంబర్ 29

పశ్చిమాసియాపై జెనీవా మహాసభను నిర్వహించాలని అధ్యక్షులు అన్వర్ సాదత్ పిలుపు చేసిన సమావేశంలో ఈజిప్టు, ఇజ్రాయిల్ మినహా మరోదేశం పాల్గొనటం లేదు.

సమావేశాన్ని బహిష్కరిస్తామని సిరియా, ఇరాన్, పాలస్తీనా విముక్తి సంఘటనలు ప్రకటించగా అమెరికా, సోవియట్ యూనియన్‌లు ఎటువంటి సహకారాన్ని పంపించలేదు. అలాగే జోర్డాన్, లెబనాన్‌లు కూడా మౌనంగా వున్నాయి.

"సమావేశంలో ఏ దేశం పాల్గొనకపోయినప్పటికి తప్పు రెండుదేశాలు పాల్గొంటాయని ఇజ్రాయిల్, ఈజిప్టులు యిప్పటికే ప్రకటించాయి.

పాలస్తీనాప్రజలకు అన్వర్‌సాదత్ ద్రోహానికి వ్యతిరేకంగా లిబియారాజధాని ట్రిపోలీలో జరిగే సమావేశంలో పాల్గొంటామని సిరియా, పాలస్తీనా విముక్తి సంఘటనలో తెలిపాయి.

కైరోలో జరిగే సమావేశం చిన్నజెనీవా సమావేశంవంటి దీని, మంత్రుల స్థాయిల్లో గాక నిపుణులస్థాయిల్లో జరుగుతుందని ఈజిప్టు విదేశాంగశాఖ సీనియర్ ప్రతినిధి తెలిపారు.ఈ సమావేశంయిప్పాగోస్టే సమావేశంగా వుంటుందని, ఎటువంటి ఎజెండా వుండదని అన్నారు.

ఈ సమావేశం శనివారం తర్వాత ఏ రోజునయినా జరగవచ్చునని భావిస్తున్నారు.

ఇదిలావుండగా సాదత్‌కు వ్యతిరేకంగా లిబియాలో గురువారం జరిగేఅరబ్‌దేశాల సమావేశానికి ఇరాన్‌కూడ హాజరవుతుందని సిరియా రాజధాని డమాస్కస్‌లో దౌత్య వర్గాలు తెలిపాయి.

ఈ అంశంపై అల్జీరియా అధ్యక్షులు బౌమెదిన ప్రత్యేకదూత సిరియా. ఇరాన్‌లకు వెళ్ళివచ్చిన అనంతరం సమావేశంలో పాల్గొనేందుకు ఇరాన్ అంగీకరించింది.

కోహిమా, నవంబరు 29

యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ అభ్యర్థి శ్రీ విఖ్రోమటుమ్ కె. అంగామి నాగాలాండ్ శాసనసభ స్పీకర్‌గా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తుపాను బాధితులకు విరాళాలు

విజయవాడ, నవంబరు 27

రాష్ట్రంలో తుపాను బీభత్సానికి, జల ప్రళయానికి గురైన బాధితుల సహాయార్థం అన్ని వర్గాల ప్రజలు, వివిధసంస్థలు,ఉద్యోగులు అచ్చికరంగా ధన, వస్తుసాహాల్లోముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు పంపడానికి ముందుకువస్తున్నట్లు వివిధ ప్రాంతాలనుండి అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

తుపాను బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రు. 20 వేలు విరాళంగా యివ్వాలని కృష్ణా, గుంటూరు జిల్లా షుగర్‌మిల్స్ అసోసియేషన్ నిర్ణయించింది.

ముఖ్యమంత్రికి మెమొరాండం

తుపాను బీభత్సానికి ఈ రెండు జిల్లాల్లో అందనారి యినట్లుగా దెబ్బతిన్నందున ఈ పరిశ్రమ నిలదొక్కుకునేందుకు రాయితీ సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతూ అసోసియేషన్ పంచదార పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. సుబ్బయ్యకు మెమొరాండం సమర్పించింది.

గుంటూరు జిల్లాలో 14 ఫ్యాక్టరీలు, కృష్ణా జిల్లాలో ఒక ఫ్యాక్టరీ నడుపుతున్నారు. వీటి రు. 1,50,000, మిగిలిన 10 ఫ్యాక్టరీలు నడుపుతున్న యజమానులకు రు. 25 లక్షలు నష్టపోయారని, నిర్వాణంలో వున్నవి యానట్లు పూర్తయిన సహాయం దెబ్బతిన్నదని, అసోసియేషన్ సభ్యులు తాజాగా 30 లక్షల చేరుకు నష్టపోయారని అభిప్రాయపడ్డారు.

ఫలితంగా ఉత్పత్తి కార్యక్రమం తగ్గుముఖంలోనికి, సరుకుల్లో వెంటనే నష్టపోవడానికి అవకాశాలు, అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని, ఇప్పటికే ఉత్పత్తి అయిన చక్కెర నిల్వలు పేరుకుపోయి ఉన్నాయని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, కాబట్టి ఈ పరిశ్రమ నిలదొక్కుకోడానికి ఆదుకోవలసిందిగా కోరారు.

తుపాను బాధితుల సహాయార్థం ఒకరోజు వేతనం విరాళంగా యివ్వాలని రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్, వ్యవసాయ సంఘాలు, పరికరాల సంస్థ ఉద్యోగులు నిర్ణయించారు.

పద్మావతి సేవాకేంద్ర నిర్ణయం

ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో తుపాను బాధిత కుటుంబాలకు సహాయం అందచేసేందుకు రు. 2 లక్షలు వసూలుచేసి పంపాలని తైనా సాంఘిక సంస్థ పద్మావతి సేవాకేంద్రం నిర్ణయించుకుంది.

రాయనపాడులో సహాయ చర్యలు

రాయనపాడు గ్రామంలోని స్థానిక ప్రముఖులైన శ్రీ సెంబుత్తి పార్థసారథి రావు, శ్రీ ఎల్లావుల వెంకటేశ్వరరావులు చొరవ తెచ్చుకొనడంతో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తలు, స్థానిక పెద్దలు సహకారంతో నిత్యం కొనుగోలు చేసి, పిల్లలకు బిస్కెట్లు, పిల్లలకు 1/2 బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ గ్రామంలో రైతాంగం పంట నష్టంతో ఆందోళన చెందుతున్నారు.

తుపాన్ ప్రాంతానికి ఏలూరు నుండి బృందం

ఏలూరు సి.ఎల్.ఆర్. కళాశాల, లైన్స్ క్లబ్, హిందూడీ మిత్రబృందం మెత్తం 40 మంది తుపాను బాధితుల సహాయ కార్యక్రమాల్లో పాల్గొనుటకు ఈనాడు ఆదివారం బయలుదేరి వెళ్ళారు.

లైట్స్‌క్లబ్ విరాళంగా యిచ్చిన 60 బస్తాల బియ్యం, హిందూడీ మిత్రబృందం అందచేసిన 12 వేల రూపాయలు అందచేసే బందిపత్రాలు. సి. ఎల్. ఆర్. కాలేజి తరపున 30 బస్తాల బియ్యం, దోమతెరలు, దీపాలు సేకరించి తీసుకు వెళ్ళారు.

పశ్చిమ గోదావరి జిల్లా పైడి మిల్లర్స్ అసోసియేషన్ ఒక లక్ష రూపాయల విరాళాన్ని బాధితుల నిమిత్తం ప్రకటించింది.

పద్మావతి మహిళా కళాశాల సిబ్బంది తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా యిచ్చారు.

మెడికల్ ప్రతినిధులు సిబ్బంది రు. 1000 విరాళంగా యిచ్చారు.

అనుగ్రహ సమితి జిల్లా పాత గన్నవరం పంచాయితీ సమితి సహాయనిధికి రు. 1116 విరాళంగా యివ్వాలని నిర్ణయించింది.

రామచంద్రపురం వి. యస్. యం కాలేజి విద్యార్థులు, సహాయనిధికి నగదు, బట్టలు పంపారు. రు. 3 వేలు వసూలు చేశారు. కాలేజి విద్యార్థులు రు. 1000, సిబ్బంది రు. 3000 విరాళంగా యిచ్చారు.

కృష్ణాజిల్లా గ్రంథాలయసంస్థ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

పల్లెపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు బాధిత సహాయార్థం రు. 56 తమ పొదుపులు రు. 116 విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

"మండలి రాజీనామాను అమోదించటం లేదు"

ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 28

విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు రాజీనామాను తాను ఆమోదించటం లేదని ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

దివిసీమ పర్యటించి శ్రీ యం. వి. కృష్ణారావుతో చర్చలు జరిపి వచ్చిన అనంతరం శ్రీ వెంగళరావు విజయవాడలో పత్రికా విలేకరుల గోష్ఠిలో యీ విషయాన్ని ప్రకటించారు. రాజీనామాను ఉపసంహరించుకోవటానికి శ్రీ మండలి అంగీకరించారా అని ప్రశ్నించగా, "ఆ విషయం ఎందుకు, నేను రాజీనామాను ఆమోదించడం లేదు" అని చెప్పారు.

రాజమల్లు రాజీనామా.... మంచిది

రాజమల్లు రాజీనామా చేశారన్న వార్తను ఆయన దృష్టికి తీసుకు రాగా, "రాజీనామా సమర్పించారా? మంచిది" అని ఆయన వ్యాఖ్యానించారు.

"రాజీనామాను సమర్పించవలసిందిగా యీ నెల 24 వ తేదీనే నేను కోరాను. నేను ప్రాసిన లేఖ అంది వుంటుంది. రాజీనామా చేసి వుంటారు. మంచిది" అని అన్నారు.

"ఆరోగ్యశాఖమంత్రిగా అవసరిగ్గానే వుండి ఇక్కడి ముఖ్య సమస్య అయిన ఆరోగ్య సమస్యను పరిశీలించవలసింది. ప్రభుత్వంలో వుండి ప్రభుత్వాన్ని విమర్శించడం మంచిదికాదు.

అలా విమర్శించదలచినపుడు అయనే ముందుగా రాజీనామా చేయవలసివుంది. నైతికంగా అలాచేసి వుండవలసింది. అలాచేయలేదు. అందుకే నేనే రాజీనామా చేయమన్నాను" అని ఆయన అన్నారు.

"ప్రజాస్వామ్యంలో మంత్రివర్గ సభ్యులు కొన్ని నైతిక విలువలు వున్నాయి. క్రమశిక్షణ అవసరం. దానిని కాపాడవలసి వుంది" అని అన్నారు.

మంత్రుల రాజీనామాలను, ఇందిరాగాంధీ పర్యటనకు ఎలాంటి సంబంధం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. శ్రీమతి ఇందిరాగాంధీతో పాటుగా తాను పర్యటించక పోవటానికి ప్రత్యేక కారణం ఏమీలేదని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. "అవి మా కాంగ్రెస్ నాయకురాలు" అని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటించినపుడు మేనా తాను అయనతో లేనన్నారు. ఇతర కార్యక్రమాల పట్ల అధికంగా కేంద్రీకరించవలసిన అవసరం వుండటం యిందుకు కారణమన్నారు.

అయ ప్రభుత్వం సుస్థిరంగా వున్నదని దానికెవరివల్ల ఏ మాత్రం భయం చెందవలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

నర్సరావుపేట తాలూకాలో రు.25కోట్ల పంట, ఆస్తినష్టం

నర్సరావుపేట, నవంబరు 29

నరసరావుపేట తాలూకాలో యిటీవల తుపానువల్ల రు. 25 కోట్లకుపైగా పంట, ఆస్తుల నష్టం సంభవించింది. పట్టణంలోను గ్రామాలలోను వేలాదిచెట్లు, ఎలక్ట్రిక్, టెలిఫోన్‌లైన్లు కూలిపోయాయి. వేలాది పూరిపాకలు, అనేక షెడ్లు నేలమట్టమయ్యాయి.

నర్సరావుపేటలోని పురంపేట, యితర పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పత్తెనవల్లి రోడ్డుప్రక్కనున్న అనేక యానాదుల పాకలు లోపలి సామానుతో సహా కొట్టుకుపోయాయి. ఇండ్లలోకి నీరువచ్చి, క్రమణాలు జరుగుతుండటంతో వందలకొద్దిమంది ఉపశిత ప్రాంతాలకు తరలి వెళ్ళి ప్రాణాలు కాపాడుకొన్నారు. పత్తెనపల్లి రోడ్డుపైన నడుములోతు నీరుపారింది.

నర్సరావుపేట తాలూకా పోతవరం గ్రామంలో 19 వతేదీ రాత్రిపెయిటిల్లు కూలి లింగం గుండ్లు హనన్‌బీ అనే 25 సం॥ల స్త్రీ మరణించింది. విద్యార్థి మంగళగిరి స్కూలులో చదువుతూన్న స్కూలు బాలి చనిపోయారు.

వేలాదిమంది వ్యవసాయ కార్మికులు ఈ తాలూకా నుండి పరకోతలకు దెల్టా ప్రాంతానికి వెళ్ళారు. అనేకమంది తుపాను సుడిబడుకపడి నానా యిబ్బందులకు గురై తిరిగి కట్టుబట్టలతో చేరుకుంటున్నారు. కొందరు ఇంకా జలమయ ప్రాంతాలలోనే చిక్కుకొనియున్నారు. కొందర్నిమాత్రమే కట్టుకొని తీసుకువచ్చిన ఘాస్వాములు కోతలు పూర్తి చేసేవరకు వెళ్ళనీయం అంటూవారిపైవత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పుడిప్పుడే తుపానులో కొట్టుకుపోయిన వారి వార్తలు తెలిసి వచ్చినవారిద్వారా తెలుస్తున్నాయి. సమిడిపుత్ర గ్రామంకుచెందిన 8 మంది చిరివాలూరి కోటూరులోను, కుంకల గుంటుకు చెందిన శ్రీ పర్లపోటు రుటుంబంలో అతని భార్య, కొడుకు, కూతురు, వినుకొండ తాలూకా యీ పూరు గ్రామంలో వివాహం చేసికొన్న అతని పెద్దకూతురు, మనుమరాలు చిరివాలూరి పెద్ద కమ్మవారిపాలెంలో ఉప్పెనలో కొట్టుకు పోయారు. ఆయనతోపాటు ఆయన అల్లుడుమాత్రం 1 వర్లాంగు శాంతి ఒయిట పడినారు. ఇంకా చేర్చిన వారిని గూర్చి ఎలాంటి వార్తలు అందుతాయోనని వివిధ గ్రామాలలోని వ్యవసాయ కార్మికులు ముఖ్యంగా వారిబంధువులలో చాలా భయాందోళనలను చెందుతున్నారు. తాలూకాలో 76 మ్లు, 1563 చేకలు-గొర్లుమునిపోయినవి నట్లు తెలుస్తుంది.

రు. 25 కోట్లకు పైగా పంట, ఆస్తులు నష్టం

తాలూకాలో సుమారు 70 వేల ఎకరాలలో వేటివాకావస్తున్న వరి తుపాను పాలయింది. సుమారు 41వేల ఎకరాల ప్రత్తి గాలికి మూసుకుపోయి పూర్తిగా కర్రయిపోయింది. సుమారు 4500 ఎకరాలలో మిర్చి పూత, పిందె, ఆకులరోగానికి మాడిపోయి నష్టనష్టమైంది. సుమారు 6800 ఎకరాలలో వాసికోడులు, పొగడిదిలు ఆకులుదీరి, మా సపోటాలు కాయలుమిగిలాయి. సుమారు 1100 ఎకరాలలో పసుపునష్టమైంది. దెబ్బ పూర్తిగా దెబ్బతింది. మినుము పంట తీవ్ర నష్టం వాటిల్లింది. మొత్తం పై పంట 85, 95% నష్టపడినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం రు. 25 కోట్లు పంట నష్టమైనదని ప్రభుత్వం శీఘ్ర రెమిషను ప్రకటించక పోవటంపై విచారాన్ని వ్యక్తం చేస్తూ నీటి నీరువా పెట్టుచేయాలని, దాన్యాపంటలు నీరు యిస్తూ, దాన్యా పంటను పెట్టుబడులు బుణాలు, ఎరువులు, విత్తనాలు విరివిగా సరఫరా చేయాలని, గతంలో యిచ్చిన ప్యాకేజి, సహకార సంఘాల బుణాలపై పడ్డి రద్దుచేసి, వడ్డీ 1 సం॥ పాటు వాయిదా వేయాలని, పాడులు కోల్పోయినవారికి, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలవారికి సహాయక చర్యలను చేపట్టమని అడుగుతూ దేశాలు లక్షిక సహాయం పనులు, క్రిడుంపాలక బందులు, అన్ పెస్టార్ జంబుడీట్లు, చెడుపు, తాలాపు నిర్వహించి నిధులు సేకరించి పంపిణీ చేయాలని నర్సరావుపేట గ్రామాలకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ పోపూరి బ్రహ్మానందం, పై. వెంకయ్య, శ్రీ షేక్‌బాషా, యువజన నాయకులు శ్రీ వి. హనుమంతరావు యితర అనేక కార్యకర్తలు, విద్యార్థి ఫెడరేషను కార్యకర్తలు అనేక మంది పనులుగా పాల్గొంటూ కిరోసిను దీపాలు వెంచడం, విద్యుం పాకలు పడిపోయిన వారికి నష్ట సహాయం పంపిణీలో జరుగుతున్న అవక తవకలను అయా సందర్భాలలో అధికార్ల దృష్టికి తెస్తూ అనేక సందర్భాలలో తుపాను బాధితులనుసమీకరించి ఆందోళనచేస్తూ, ఘర్షణపడుతూ సహాయక చర్యలు సక్రమంగా జరుగుటకు కృషి చేస్తున్నారు. ఇన్‌చార్జి ఆర్.డి.వో. శ్రీ శర్మ తాలూకా తహశీల్దార్ శ్రీ కె. వి. రమణారావు, నర్సరావుపేట మున్సిపాలిటీ కమిషనర్ శ్రీ ఆర్. రామారావు వాళ్ళు సిబ్బందితో సహాయ చర్యలను చేపడుతున్నారు.

పడిపోయిన పాకలకు నష్ట పరిహారాన్ని సక్రమంగా అందచేయటకు గాను తాలూకాలో రెవిన్యూ, వ్యవసాయశాఖ, మున్సిపల్, కమర్షియల్ టాక్స్, పి.డబ్ల్యు.డి. శాఖలదివర శాఖలలోని గజిటెడ్ ఆఫీసర్ల నాయకత్వంలో మొత్తం 15 పరిశీలక బృందాలను ఏర్పాటు చేసి వారిద్వారా పట్టణంలోను, గ్రామాలలోను 29 ఉపయం నుండి పడిపోయిన పాకలను గుర్తిస్తూ అప్పటి కప్పుడే నష్ట పరిహారం యిచ్చుటకు, 28 వ తేదీ ఉదయం 10 గంటలకు తాలూకా ఆఫీసులో ఆర్. డి. వో. శ్రీ సి. వి. ఆర్. శర్మ అధ్యక్షతన జరిగిన అధికార్ల సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు ఉత్సాహంతో ముందు కొస్తున్నారు.

సహాయక చర్యలను త్వరితం చేయాలి

85-95శాతం పంటలుపోయి, తాలూకాలో రు. 25 కోట్లు పంట నష్టమైనందున ప్రభుత్వం శీఘ్ర రెమిషను ప్రకటించక పోవటంపై విచారాన్ని వ్యక్తం చేస్తూ నీటి నీరువా పెట్టుచేయాలని, దాన్యాపంటకు నీరు యిస్తూ, దాన్యా పంటను పెట్టుబడులు బుణాలు, ఎరువులు, విత్తనాలు విరివిగా సరఫరా చేయాలని, గతంలో యిచ్చిన ప్యాకేజి, సహకార సంఘాల బుణాలపై పడ్డి రద్దుచేసి, వడ్డీ 1 సం॥ పాటు వాయిదా వేయాలని, పాడులు కోల్పోయినవారికి, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలవారికి సహాయక చర్యలను చేపట్టమని అడుగుతూ దేశాలు లక్షిక సహాయం పనులు, క్రిడుంపాలక బందులు, అన్ పెస్టార్ జంబుడీట్లు, చెడుపు, తాలాపు నిర్వహించి నిధులు సేకరించి పంపిణీ చేయాలని నర్సరావుపేట గ్రామాలకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ పోపూరి బ్రహ్మానందం, పై. వెంకయ్య, శ్రీ షేక్‌బాషా, యువజన నాయకులు శ్రీ వి. హనుమంతరావు యితర అనేక

అనవసర రాజకీయ వివాదాలకు స్వస్తిచెప్పి బాధితులకుతక్షణసాయం అందించడానికి సమైక్య కృషి

కమ్యూనిస్టు పార్టీ లెజిస్లేటర్ల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 29

అనవసరమయిన, ఉద్దేశ పూర్వకమయిన రాజకీయ వివాదాలు స్వస్తి చెప్పి, తుపాను బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు గాను సమైక్యంగా కృషి చేయాలని శాసన సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ చేమర్తి శ్రీకృష్ణ, శాసనమండలిలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, శాసనసభ్యులు శ్రీ పంచా సత్యనారాయణ, శ్రీ రజబ్ అలీ, శ్రీ యం. నాగిరెడ్డి, శ్రీ వి. నిర్వాణరావు సోమవారం ప్రకటనలో అన్ని రాజకీయ పార్టీలను, వ్యక్తులను సమైక్య ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కనీ వినీ ఎరుగని తుపాను బీభత్సంవల్ల సంభవించిన అపార నష్టానికి గురయినవారికి తక్షణం సహాయం అందించ వలసిన సమయంలో అనవసరమయిన, ఉద్దేశ్య పూర్వకమైన రాజకీయ వివాదాలను చొప్పించి చేయటం అత్యంత విచారకరం. అందరికీ సహాయాన్ని అందించేందుకు శక్తివంతమైన సాధనంగా అందుకరిని సమైక్యమైన, సమస్యయి పూరితమయిన ప్రయత్నాలు చేయడం అవసరం.

నిత్యావసర వస్తువుల వ్యాపారులు తమ లాభాల కొరకు చేసే విధంగా ఏ రాజకీయ పార్టీ లేక నాయకుడుకూడా ప్రస్తుత పరిస్థితిని తమ సంకుచిత ప్రయోజనాలకు ఉపయోగించుకోకుండా వుండాలి.

ఏ మాత్రం సరిపోక పోవటమేగాక కొన్ని సందర్భాలలో అవినీతి పద్ధతులను కూడా అవకాశం కల్పించే పరిపాలన యంత్రాంగం పైనుండి పూర్తిగా ఆధారపడక అన్ని స్థాయిలలో అభిలపక్ష సహాయక కమిటీలనుఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువచ్చి వుండవలసింది.

త్వరితంగా సహాయాన్ని అందించవలసిన కేంద్ర ప్రభుత్వం జరిగిన నష్టంతో పోల్చిచూడ అతి తక్కువ సహాయంచేసింది.పరిస్థితి తీవ్రతనుదృష్టిలో వుంచుకునిచెంటనే సహాయాన్ని ప్రకటించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించేందుకు వారం రోజులు గడిచిన వ్యవధి లేని కొందరు నాయకులు రాజధాని నుండి అన్ని రకాల వ్యాఖ్యలతో కేవలం ప్రకటనలను మాత్రమే చేస్తున్నారు. బాధితులకు సహాయంచేసి, ధైర్యాన్ని యిచ్చేబదులు ఇటువంటి తరహా ప్రకటనలు లక్ష్యానికి హాని చేసేందుకు మాత్రమే దోహదకరాయి. అటువంటి అనవసరమైన వివాదాలకు స్వస్తిచెప్పి అన్ని వైపులనుండీ సహాయాన్ని స్వీకరించేందుకు ప్రయత్నించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

నష్టం యొక్క తీవ్రతను తెలియచేసి తగిన సహాయం కొరకు కేంద్రాన్ని డిమాండు చేయటంతోబాటు తక్షణం తీసుకోవలసిన యీ క్రింది సహాయ చర్యలపై రానున్న మంత్రివర్గం సమావేశంలో ప్రభుత్వం నిర్ణయాలు చేయవలసి వుంది.

1. సాధారణ జీవనం పునరుద్ధరించబడే వరకు పనులు, ఉపాధి కల్పించేంత వరకు మరికొంత కాలం ఉచితంగా బియ్యాన్ని సరఫరా చేయాలాన్ని కొనసాగించాలి.

2. ప్రస్తుత మున్న చౌక డిపోద్వారా బియ్యం, కిరసనాయిలు, పంచదార, వస్త్రం యితర వినిమయ వస్తువులను సరఫరా చేయడంతో బాటు అవసరమైనచోట కొత్త షాపులను ప్రారంభించాలి.

3. నష్టపోయిన ఇండ్లకు హామీ ఇచ్చిన రు. 150 లను, చనిపోయిన వారి కుటుంబాలకు యిస్తామని ప్రకటించిన రు. 1000 లను వెంటనే ఏనిని తీవ్రతరం చేయాలి. ప్రస్తుత మున్న నిబంధి యిందుకు సరిపోదు గనుక దెబ్బతినిప్రాంతాల నుండి నిబంధిని పిలిపించాలి.

4. ఎటువంటి మినహాయింపులులేకుండా నష్టాన్ని అచ్చికంగా అంచనా వేసి భూమి శిస్తు, యితర పన్నులను రెమిషన్ ప్రకటించాలి.

దాదాపు 20 శాతం వరి పొలాలలో

డిసెంబర్ 19కి పాలిమిక్స్ కేసువాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 29 ఎలాంటి (ప్రయోజనాలు కె. జి. ఖన్, పాలిమిక్స్ కేసులో మాజీ మున్సిపల్ [illegible] ఎల్. హాండా, వారిపై సులాతి (విత్త కమిషనర్ శ్రీ బి. ఆర్. తంబాలు మంజూరు [illegible] కోర్టులో సంజయ్ న్యాయవాది)ం మహా చేసిన క్షమాపణను సవాలుచేస్తూ శ్రీసంజయ్ [illegible] వాల్యూలం దిన్న తర్వాత, డిసెంబర్ 19 కి న్యాయమూర్తి శ్రీ వి. డి. మిశ్రా ఎదుట రిట్లి హైకోర్టు నిన్న నోటీసు జారీ చేశారు.

వారంత [illegible] సెక్షన్ బి, 1947 చేసి-వి.

సంజయ్‌గాంధీ న్యాయవాది శ్రీ కె. ఆర్. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 5 (1) డి, అవినీతి చట్టం సెక్షన్ 5 (2) క్రింద ఆ కేసు దాఖలు చేయబడింది. శ్రీ సంజయ్‌గాంధీ మారుతి మోటార్స్ క్రింద రిట్లిలో వాటర్ అండ్ సానిటేషన్ సర్వీసెస్‌లో నిర్వహించబడుతున్న మారుతి టెక్నికల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక రసాయనానికి బదులు, మరొక రసాయనం వరపరచేసిందని ఆ కేసు పెట్టబడింది.

రాబోయే సమావేశ నివేదికలో తన అధికార పదవిని దుర్వినియోగపరచి తంబా కంపెనీకి ఎక్కువగా ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చి పెట్టేందుకై ప్రయత్నించినట్లు ప్రధాన నిందితుడుగా పేర్కొనబడ్డారు.



డిశంబర్2 విడుదల!!
ఉదయంఆటతో

శతదినోత్సవజంటు
వీరోకృష్ణ * భారతి నటించిన
అపూర్వనవలాచిత్రం!

జి.ఆర్.మహిరెడ్డి సమర్పించు
నేతికంటి సుబ్బరామయ్య మధురకావ్య

మనస్విని

ఆంధ్ర సిద్ధార్థ రిలీజ్

PHONE 76403

DEVI నిర్మాత అనురాధమనుభట్టారెడ్డి దర్శకత్వం వి. సాంబశివరావు

ఉపాధి మరియు శిక్షణ

సువర్ణావకాశము!

భారతదేశంలోని అన్ని రాష్ట్రములనుండి మెట్రిక్ అపై అర్హతగల బాలురు బాలికలనుండి కరస్పాండెన్సుద్వారాగాని లేక 'ఎస్. ఇసి' ప్యాకేజీలో తి. • టేప్ రికార్డర్, రేడియో, గ్రామ్ఫోన్ ఇంజనీర్లుగా శిక్షణ పొందుటకు కావలెను శిక్షణ జయప్రదంతంగా పూర్తిచేసిన తరువాత ఎస్. ఇసి. ప్యాకేజీలో రు. 250 నుండి రు. 1000 వరకు ఉద్యోగంలోగాని లేదా మీ స్వంత రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సేల్సు ఆఫీసరు కం-ఇంజనీర్‌గా నెలకు రు. 500 + కమిషన్‌పై నేషనల్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ వారు ఇండియా మాన్యుఫాక్చరింగ్, మార్కెటింగ్, సర్వీసింగ్ అండ్ ఎగుమతి సంస్థ క్రింద నియమింపబడెదరు.

ఇంగ్లీషు లేక హిందీలో శిక్షణ ఏర్పాటు చేయబడినది. పూర్తివివరములు ప్రాస్పెక్టస్‌ను, కమిషను పారయ ఇంగ్లీషులేకహిందీలో వ్రాస్తూ రు. 4-00లను మనిఆర్డరు చేయవలెను.

దయచేసి ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే వ్రాయగలరు.

NEC నేషనల్ ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ (రజిష్టర్డు)

A-30, విశాల్ సినిమా ఎదుట విశాల్ ఎన్‌క్లేవ్, న్యూఢిల్లీ-110027.

రేడియో

గురువారం డిసెంబరు 1
శక 1899. * * మార్గశిర్ష 10

హైదరాబాదు - ఎ

ఉ॥ ప్రసారము-I
6.00 వందేమాతరం, 6.55 జీవన స్రవంతి 7.45 చిత్రసీమ 8.30 పి. పట్టాభి రామారావు . వేణువు 9.00 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము-II
11.30 ప్రాథమిక పాఠశాలలకు, 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.05 ఎస్. రాజా సణ్ముఖం . గానం 1.00 చిత్రసీమ, 1.10 హిందీపాఠం, 2.10 పర్ ది హైస్కూల్సు 2.30 ప్రసార సమాప్తి.

సా॥ ప్రసారము-III
5.30 వాద్య సమ్మేళనం 8.00 నాటిక 8.45 జానపద గేయాలు 10.00 రేడియో సంగీత సమ్మేళనం : 11.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ ప్రసారము-I
5.55 వందేమాతరం, 6.55 జనన స్రవంతి 7.45 లలిత సంగీతం 7.45 చిత్రరంగిణి 8.30 దాలిబాబ్తి లాలాజీరావు. నాదస్వరం 9.00 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము-II
11.30 ప్రాథమిక పాఠశాలలకు, 11.45 ఉన్నత పాఠశాలలకు మన రాష్ట్రం - ఆహార ధాన్యాలు 12.05 దాలిబాబ్తి లాలాజీరావు. నాదస్వరం 1.10 చిత్రరంగిణి 2.10 పర్ ది హైస్కూల్సు 2.30 ప్రసారం సమాప్తి.

సా॥ ప్రసారము-III
5.30 చిత్రరంగిణి 8.00 నాటిక 8.15 యువవాణి 9.30 రాధ, జయలక్ష్మి గానం. 10.00 రేడియో సంగీత సమ్మేళనం . 11.30 ప్రసార సమాప్తి.

ఉచితం! ఉచితం!
జిప్ హెండ్‌బ్యాగ్
జిప్ ఎయిర్ ఇండియా బ్యాగ్
జిప్ డాక్యుమెంటు పైల్
శ్రీ లక్ష్మీగ్రూప్‌లో
సభ్యులుగా చేరి పొందండి!
ఆంధ్రప్రదేశ్ సేవింగ్ పైసా
Proven India

విశాలాంధ్ర విజ్ఞాన సమితి కుంభన ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి రామచంద్రరావు, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004, R No. 3118/57